


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 26-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 14 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రకృతి సేద్యంలో నవ్యాంధ్ర అగ్రగామి

- ఐరాస సదస్సులో కీలకోపన్యాసం
- 2029 నాటికి 20 లక్షల ఎకరాలు లక్ష్యం
- కీలక ప్రసంగాలు చేసిన తొమ్మిది మందిలో చంద్రబాబు ఒకరు




న్యూయార్క్: రైతులకు ఖర్చును తగ్గించి చీడపీడల లేని కాలుష్య రహిత సాగును ప్రోత్సహించే దిశగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఐరాస సదస్సులో కీలకోపన్యాసం చేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ఇప్పటికే లక్షల ఎకరాల్లో సాగయ్యేలా చేయడం, 2029 నాటికి 20 లక్షల ఎకరాలకు ఈ విస్తీర్ణాన్ని పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను అంతర్జా తీయ వేదికపై ఆవిష్కరించారు. న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో ప్రపంచ ఆర్థిక వేదిక-బ్లూంబెర్గ్ నిర్వహించిన సుస్థిర అభివృద్ధి-ప్రభావం సదస్సులో ముఖ్య మంత్రి చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. పైసా పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయానికి అమెరికన్ సాంకేతికత, మేథో పరిజ్ఞానాన్ని జోడించేందుకు పరస్పర సహాయ సహకారాలపై ఆయన చర్చించారు. ఇప్పటికే దేశంలో ప్రకృతి సేద్యంలో నవ్యాంధ్ర అగ్రగామిగా ఎదిగి సాధిస్తున్న విజయాలను వివరించారు.

ఈ సమావేశంలో కీలక ప్రసంగాలు చేసిన తొమ్మిది మందిలో చంద్రబాబు ఒకరు కావడం విశేషం.

### నేడు విశాఖకు డీజీపీ

అమరావతి: అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర డీజీపీ ఠాకూర్ ఇవాళ రాత్రికి హైదరాబాద్ చేరుకోనున్నారు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి నేరుగా విశాఖపట్నానికి డీజీపీ ఠాకూర్ వెళ్లనున్నారు. అరకులో ప్రజాప్రతినిధుల హత్యోదంతం నేపథ్యంలో ఆయన అక్కడ పర్యటించ నున్నారు.

జిల్లా పోలీసు ఉన్నతాధి కారులతో సమీక్ష జరపనున్నారు.

### అక్టోబర్ 9 నుంచి 17వ తేదీ వరకు

## బతుకమ్మ ఉత్సవాలు

హైదరాబాద్: బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి సమీక్ష సమావేశం నిర్వహించారు. దుకాణాలు, సంస్థల్లో బతుకమ్మలు ఏర్పాటు చేసేలా కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 9 నుంచి 17వ తేదీ వరకు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అక్టోబర్ 17న సద్దుల బతుకమ్మ ఉంటుందని వెల్లడించారు. గత ఏడాది కంటే ఘనంగా ఉండేలా అన్ని శాఖలు ఏర్పాట్లు చేయాలి. ట్యాంక్‌బండ్, పీపుల్స్‌ప్లాజాలో పండుగ వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేయాలి. బతుకమ్మ పండుగ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసేలా చర్యలు తీసుకోవాలి. పండుగను

తరువాయి 2లో..

### 125 ఏళ్ల కాంగ్రెస్ చరిత్ర

# కనుమరుగౌతోంది

- చిన్న పార్టీల దయా దాక్షిణ్యాల కోసం వెంపర్లాడుతోంది
- బీజేపీ పాలిత రాష్ట్రాల పట్ల శత్రుత్వ వైఖరితో వ్యవహరించేది
- ఓటు బ్యాంకు రాజకీయాల నుంచి బీజేపీ దేశానికి విముక్తి కలిగించింది

'కార్యకర్త మహాకుంభ మేళా'లో ప్రధాని



భోపాల్: ఒకప్పుడు చిన్న పార్టీలను తొక్కేసిన కాంగ్రెస్ ఈరోజు అధికారం కోసం అదే పార్టీల దయా దాక్షిణ్యాల కోసం వెంపర్లాడుతోందని ప్రధాని మోదీ అన్నారు. ఓటమి భయంతోనే ఇతర పార్టీలతో పొత్తులకు ఎగబడుతోందని చెప్పారు. మంగళవారంనాడిక్కడ జరిగిన 'కార్యకర్త మహాకుంభ మేళా'లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. 125 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కుదించుకుపోయి అస్థిత్వం కోల్పోయే పరిస్థితిలో ఉందని అన్నారు. ఎన్నో ఓటమిలు చవిచూసినా ఆ పార్టీ ఎగదడం లేదన్నారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ పాలిత రాష్ట్రాల పట్ల కుట్ర ధోరణి, శత్రుత్వ వైఖరితో వ్యవహరించేదని అన్నారు. ముఖ్య మంత్రిగా తాను ఉన్నప్పుడు ఏ కేంద్ర మంత్రి కూడా తనకు కనీసం నమస్కారం కూడా చేసేవారు కాదని, ఆ మరుసటి రోజు ఆ ఫొటో పేపరులో వచ్చేదని చెప్పారు. ఏడు దశాబ్దాలుగా కాంగ్రెస్ సాగిస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాల నుంచి బీజేపీ దేశానికి విముక్తి కలిగించదని ప్రధాని మోదీ అన్నారు. మధ్యప్రదేశ్ ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ అధికారంలో ఉండగా పట్టించుకోలేదని, ప్రజల గురించి ఒక్క బీజేపీ మాత్రమే ఆలోచించిందని అన్నారు. రాష్ట్ర ప్రగతి బీజేపీకి ముఖ్యమైతే, కాంగ్రెస్‌కు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలే ముఖ్యమన్నారు. 'సబ్ కా సాథ్ సబ్ కా వికాస్' అనేది బీజేపీ ఎన్నికల నినాదం కాదన్నారు. రేపటి మంచిరోజు కోసం తాము ఎంచుకున్న మార్గమని మోదీ వివరించారు.

## రైల్వే సమస్యలపై తెదేపా ఎంపీల ఆందోళన



- విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుకు డిమాండ్
- ద.మ.రైల్వే జీఎం సమావేశం నుంచి బయటకు వచ్చిన ఎంపీలు
- హాజరుకాని వైకాపా, భాజాపా ఎంపీలు

విజయవాడ: రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల గురించి చర్చించేందుకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ ఏర్పాటుచేసిన సమావేశంలో గందరగోళం నెలకొంది. ఈ సమావేశానికి టీడీపీ ఎంపీలు ఎనిమిది మంది ఒకే వాహనంలో రాగా... మరో నలుగురు మాత్రం విడిగా సమావేశ ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు, ఏపీకి రైల్వే జోన్ కేటాయింపు విషయంలో అసంతృప్తిగా ఉన్న టీడీపీ ఎంపీలు సమావేశం మధ్యలోనే బయటకు వచ్చి తమ నిరసన తెలియజేశారు.

రైల్వే శిక్షణ కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. రాష్ట్రానికి రైల్వే జోన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా

తరువాయి 2లో..

## గెలుపు కాదు.. మార్పు లక్ష్యం

### జనసేన అధినేత పవన్‌కల్యాణ్



ఏలూరు(ప.గో): ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా తాను రాజకీయాల్లోకి రాలేదని సమాజంలో మార్పు తీసుకొచ్చి ప్రజల్లో చైతన్యం తేవడమే తన ఆకాంక్ష అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. ఏలూరులోని క్రాంతి కల్యాణమండపంలో మంగళవారం ఉదయం ఆయన వివిధ వర్గాలు, సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులతో ఆయన మాట్లాడుతూ...తన ఫొటోను ఆటోలపై పెట్టుకున్న డ్రైవర్లను కొంతమంది నేతలు వేధిస్తున్నారన్న విషయం తన

తరువాయి 2లో..

## హింసతో మార్పు సాధ్యం కాదు : వెంకయ్య



తిరుపతి: హింస ద్వారా ప్రతిహింస తప్ప మార్పు సాధ్యం కాదని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తిరుపతిలో అన్నారు. అరకు శాసనసభ్యుడు కిడారి సర్వేశ్వరరావును మావోయిస్టులు కాల్చి చంపిన ఘటనపై పరోక్షంగా స్పందించిన ఉప రాష్ట్రపతి... బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని గుర్తించాలన్నారు. పౌరహక్కులు సాధారణ వ్యక్తులకే గానీ.. మనుషులను కాల్చి చంపేవారికి కాదని పేర్కొన్నారు. గిరిజనులను కాల్చి చంపడం హేయమైన చర్యని అన్నారు. పౌరహక్కుల గురించి ప్రకటనలు చేసేవారు...వ్యాసాలు రాసేవారు అరకు ఘటన తర్వాత ఎందుకు మౌనంగా ఉన్నారని ఉపరాష్ట్రపతి ప్రశ్నించారు. వ్యక్తులను చంపండం ద్వారా మార్పు తీసుకురాలేరని... సామాజిక చైతన్యం ద్వారానే ఇది సాధ్యమని అన్నారు.

**తిరుమలేశుడి సేవలో ఉపరాష్ట్రపతి**

తిరుమల శ్రీవారిని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం కుటుంబ సభ్యులతో కలసి మహాద్వారం వద్దకు చేరుకున్న వెంకయ్యనాయుడికి ఆలయ మర్యాదలతో మంగళ వాయిద్యాల నడుమ తితిదే ఉన్నతాధికారులు, అర్చకులు స్వాగతం

తరువాయి 2లో..

## ఉపాధి లేకుండా పోయింది

- జూట్ మిల్లుల కార్మికుల గోడు - వేతనాలు పెంచడం లేదు
- జిందాల్ కార్మికుల ఆవేదన - న్యాయం చేయాలంటూ మనవి
- జననేతకు ప్రతిచోటా విన్నపాలు - అడుగడుగునా సమస్యల వెల్లువ



విజయనగరం : ప్రజా సంకల్ప యాత్ర విశాఖపట్నం: వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర 270వరోజు మంగళ వారం విజయనగరం జిల్లా ఎస్.కోట నియోజక వర్గం, కొత్తవలస మండలంలోని తుమ్మి కాపల్లి శిబిరం నుంచి ప్రారంభమై అడ్డపాలెం, నిమ్మలపాలెం, అప్పన్న పాలెం, గాంధీనగర్, గంగుబూడి జంక్షన్, మల్లివీడు, గోల్డ్‌స్టార్ జంక్షన్, జమ్మా దేవిపాట, రంగాపురం క్రాస్ మీదుగా రంగరాయపురం వరకు కొనసాగింది.

మల్లివీడు వద్ద లక్కవరపుకోట మండలంలోకి అడుగుపెట్టిన జననేత, ఆ తర్వాత రోజంతా అదే నియోజకవర్గం, అదే మండలంలో పర్యటించారు. ప్రతిచోటా ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. మంగళవారం తుమ్మికాపల్లి శివారులోని శిబిరం వద్ద ప్రారంభమై యాత్రకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు. ఇప్పుడు విజయనగరం జిల్లా ఎస్.కోట నియోజకవర్గంలో కొనసాగుతోంది. విజయనగరం జిల్లా శృంగవరపు కోట మండలం కొత్తవలస మండలంలో 270వ రోజు వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రకు ప్రజలు తండోపదండబాలుగా విచ్చేశారు. అందులో వికలాంగులను చూసిన ఆయన చలించిపోయారు. నిమ్మలపాలెం వద్ద గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జననేతను సాదరంగా ఆహ్వానిస్తూ వారి కార్యక్రమాలకు రావలసిందిగా ఆహ్వానించారు. దివ్యాంగులకు ఉపాధికల్పించాలని కోరారు. జిందాల్ కార్మికులు కూడా తండోపతండాలుగా కదిలి వాచ్చరు. కంపెనీ తమకు కనీస వేతనాలు అమలుచేయటం

తరువాయి 2లో..



# ఈ ఏడాదిలోనే స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభం: జిల్లా కలెక్టర్

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఉత్తర్వులు ప్రకారం ఏపి చెడల్ స్పోర్ట్స్ స్కూళ్లను అన్ని మౌలిక సదుపాయాలతో ఈ విద్యా సంవత్సరంలోనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బా. హరిజవహర్‌లాల్ అన్నారు. మంగళవారం స్పోర్ట్స్ స్కూల్ కార్య నిర్వాహక కౌన్సిల్ ప్రధమ సమావేశం కలెక్టర్ అధ్యక్షత జరిగింది. రాష్ట్రస్థాయిలో ఎంపికకాబడిన విద్యార్థిని, విద్యార్థులు2018-19లో అకాడమిక్ విద్యా సంవత్సరంలో నివాసం కొరకు తాత్కాలిక భవనం, మౌలిక వసతులు, ఇతర అంశాలు సమకూర్చి విద్యార్థులను పిలవాలని అన్నారు. ఆర్అండ్‌బి పర్యవేక్షణలో ఉన్న పనులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. వేరే శాఖకు పనులు అప్పగించేందుకు నిబంధనలు మేరకు చర్యలు తీసుకునే అవకాశాలు పరిశీలించారు. ద్రోనాచార్య అవార్డు గ్రహీత(కబాడ్డి) ఇ.ప్రసాదరావు బాక్సింగ్‌లో అర్జున అవార్డు గ్రహీత సీర జయరాం, ఇంటర్‌నేషనల్ లిఫ్టర్ కుమారి మత్స సంతోషిలను పాఠశాలలో బోధకులుగా నియమించేందుకు అంగీకరించారు. ఈ సమావేశంలో డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చక్రవర్తి, జె.సి-2 జె.సీతారామారావు, శాప్‌సహాయ సంచాలకులు ఎల్.దేవానందం, ఆర్అండ్‌బి ఎస్.ఇ. విజయలక్ష్మి, డిఎంఅండ్‌హెచ్ఓ డా.విజయలక్ష్మి, డిఇఓ నాగమణి, ఒకేషనల్ అధికారిచీఫ్‌కోర్సు సూర్యారావు తదితరలు పాల్గొన్నారు.

## నందమూరి హరికృష్ణపై
# చైతన్య రథసారధి పుస్తకావిష్కరణ

విజయనగరం: నిబద్ధతకు నిలువెత్తు రూపంగా, మాటకు కట్టుబడే తత్త్వంతో, తెలుగు భాషపై మిక్కిలి మక్కువతో నందమూరి హరికృష్ణ తన జీవితాన్ని గడిపారని విజయ నగరం పార్లమెంటు సభ్యులు, మాజీ కేంద్ర పౌరవిమానయాన శాఖామాత్యులు పూసపాటి అశోకగజపతిరాజు అన్నారు.

తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వి పి రాజు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి హరికృష్ణ జీవితవిశేషాలపై " చైతన్య రథసారధి " అనే పేరుతో తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్య క్షులు సముద్రాల గురుప్రసాద్ రాసిన పుస్తకాన్ని మంగళవారం ఉదయం అశోక్ బంగ్లాలో అశోక్‌గజపతిరాజు ఆవిష్కరించి మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు సినీరంగంలోను, రాజకీయ రంగంలోను నందమూరి తారక రామారావుతో కలసి పనిచేసారని, 2013 ఆగస్టులో రాష్ట్ర విభజనపై రాజ్యసభలో చర్చకు వచ్చినప్పుడు తెలుగులో ప్రసంగించి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఇనుమడింపచేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో...

విజయనగరం శాసనసభ్యు రాలు మీసాల గీత,జిల్లా గ్రంథాలయ సంఘం ఛైర్మన్ బొద్దుల నరసింగరావు, విజయనగరం మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ వి ఎస్ ప్రసాద్, రచయిత సముద్రాల గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక నివేదన



విజయనగరం: ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీశ్రీశ్రీపైడితల్లమ్మ వారికి మంగళవారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి లడ్డూలను నివేదించారు. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## నూకాంబికను తాకిన
# సూర్యకిరణాలు



అనకాపల్లి : అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయంలో మంగళవారం అరుదైన సంఘటన చోటు చేసుకుంది. తెల్లవారు జాముల 6.39 నిమిషాల సమయంలో సూర్యకిరణాలు నేరుగా అమ్మవారిని తాకాయి. గతంలో పాదాలను తాకిన సూర్య కిరణాలు ఇప్పుడు నేరుగా అమ్మవారిని విగ్రహాన్ని తాకడం విశేషమని, ఆలయ అర్చకులు పేర్కొంటున్నారు. పౌర్ణమి సందర్భంగా ఈ సంఘటన చోటుచేసు కుందన్నారు. ఈ సంఘటనను తిలకించేందుకు భక్తులు ఆశక్తి చూపారు. సుమారు 20 నిమిషాలకు పైగా, ఆలయ మూలవిరాట్‌ను సూర్యకిరణాలు తాకడంతో శోబాయమానంగా అమ్మవారు దర్శనమిచ్చారు.

# వివాహిత ఆత్మహత్య



అచ్యుతాపురం: మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో పూడిమడకలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పూడిమడక శివారు జాలారిపాలెం గ్రామానికి చెందిన తెడ్డు నూకమ్మ (38) తన భర్త తెడ్డు పోలయ్య మరో మహిళతో అక్రమ సంబందం పెట్టుకున్న విషయం తెలిసి నిలదీసి అడుగుతున్నందుకు తరచూ వేదింపులకు గురి చేసేవాడు. పోలయ్య రోజూ శారీరకంగా, మానశికంగా వేదించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన నూకమ్మ సోమవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న తల్లి మడ్డు కుంచమ్మ భర్త వేదింపులు తాళలేక, తీవ్రమైన ఒత్తిడికిలోనై మరణించిందని పోలీసులకు ఫిర్యాదులో పేర్కొంది. తన కూతురు ఆత్మహత్యకు కారకుడైన తెడ్డు పోలయ్యను కఠినంగా శిక్షించాలని మృతురాలి తల్లి ఆవేదన వ్యక్తం చేసారు. మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు మృతురాలి భర్తపై 498, 306 కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ వై.తారకేశ్వర్రావు తెలిపారు.



# మహాజన సభ కోసం ఆశగా ఎదురుచూస్తున్న చక్కెర రైతాంగం

- సభ్యరైతులకు ఐదుకోట్ల డెబ్బై లక్షల రూపాయిలు బకాయిలు
- చక్కెర కర్మాగారాన్ని పీల్చి పిప్పి చేసిన పాలకవర్గం
- మద్దతు ధరకై ఆరాటం ...

చోడవరం : జిల్లా కలెక్టర్, ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్ అధ్యక్షతన ఈ నెల 28న నిర్వహించనున్న చోడవరం సహకార చక్కెర కర్మాగారం(గోవాడ షుగర్స్) మహాజన సభకోసం చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని సుమారు 24,500 మంది సభ్యరైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. క్రషింగ్ లక్ష్యం-ఉత్పత్తి, రికవరీ, కార్మిక కర్షకుల చెల్లింపులు తదితర విషయాల్లో రాష్ట్రంలోని చక్కెర కర్మాగారాలన్నింటిలో అగ్రపధాన నిలబడిన గోవాడ షుగర్స్‌లో 2013లో ఏర్పడ్డ పాలకవర్గం చేసిన చిన్న, పెద్ద పొరబాట్లతో లక్ష్యానికి దూరమై పీకల్లోతు అప్పుల్లో మునిగిపోయిందనే ఆరోపణలు బహిరంగంగా వినపడుతున్నాయి. గతేడాది మహాజన సభలో ప్రకటించిన కనీస మద్దతు ధర టన్నుకు రూ.2633లకు గాను ఇప్పటికింకా సభ్యరైతులకు టన్నుకు రూ.133లు చొప్పన సుమారు ఐదుకోట్ల డెబ్బై లక్షల రూపాయిలు బకాయిలున్నాయి. 2017-18 సీజన్‌లో 5 లక్షల 50 వేల టన్నుల క్రషింగ్ లక్ష్యంతో ఫ్యాక్టరీ ఎం.డి, ఛైర్మన్లు 2017 డిశెంబరు మొదటి వారంలో చెరకు గానుగాట ప్రారంభించారు. 9.75 శాతం యావరేజి రికవరీతో 4 లక్షల 31 వేల 333.054 టన్నుల చెరకు గానుగాడగా, 4 లక్షల 21 వేల 850 క్వింటాళ్ల పంచదార దిగుబడి, కో-జనరేషన్ ద్వారా కోటి 27 లక్షల 91 వేల 100 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేశారు. చెరకుకు మద్దతు ధర లేకపోవడంతో అధిక శాతం మంది రైతాంగం చెరకు సేద్యానికి దూరమవుతున్నారని ఏ.పి చెరకు రైతు సంఘం ఆరోపిస్తోంది. ఈ నేపధ్యంలో ఏ యేడాదికా యేడాది రైతాంగం చెరకు సాగు తగ్గిస్తున్నారు. దీనికి తోడు చెరకు దిగుబడి అంతంతమాత్రంగానే ఉంటోంది. ఎరువుల ధరలు, పెట్టుబడులు పెరగుతుండటం, ఆర్ధిక ఇబ్బందులు, గిట్టుబాటు ధరలు రాకపోవడంతో సగటు రైతాంగం వ్యవసాయం చేయలేక చేతులెత్తేస్తున్నారు. దీంతో రైతన్నలు కూలీలుగా మారి పట్టణాలకు వలసలు పోతున్నారు. ఈ నేపధ్యంలో కొత్త వంగడాలను సరఫరా చేయడం, గిట్టుబాటు ధర కల్పించడం వంటి చర్యలు ఫ్యాక్టరీ యాజమాన్యాలు చేపట్టకపోతే మనుగడ సాధ్యం కాదని రైతు, ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నాయి. చెరకు దిగుబడులు తగ్గడం, సకాలంలో వర్షాలు కురవకపోవడం, కొత్త వంగడాలు లేకపోవడం, ఎక్కువగా తెగుళ్లు ఆశించడం, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి కారణాలు చెరకు దిగుబడులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గిట్టుబాటు ధర కల్పించే విదంగా ఫ్యాక్టరీ యాజమాన్యాలు, జిల్లా కలెక్టర్, ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే ఫ్యాక్టరీ నుండి నాణ్యమైన చెరకు విత్తనం సరఫరా చేసి, వివిధ రకాల ప్రోత్సాహకాలతో రైతాంగాన్ని చెరకు సాగువైపు మళ్లించాల్సి ఉందని అన్నదాతలు చెబుతున్నారు. ఈ విధంగా యాజమాన్యం కృషి చేస్తే తప్ప ఫ్యాక్టరీ అనుకున్న స్థాయిలో క్రషింగ్ లక్ష్యాలను చేరుకోలేదని రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, సభ్య రైతులు చెబుతున్నారు.

# రాఫిల్ యుద్ధ విమానాలు కొనుగోళ్లలో భారీ స్కాము
## రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు భవానీ ప్రసాద్



అనకాపల్లి : రాఫిల్ యుద్ధ విమానాల కొనుగోళ్లలో భారీ స్కాము జరిగిందని రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు భవానీ ప్రసాద్ అన్నారు. స్థానిక గవరపాలెంలో సంతబయలు సేవాదళ్ కార్యాలయానికి మంగళవారం ఆయన విచ్చేసారు.

ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో దేశంలోనే అతి పెద్ద స్కామ్ జరిగిందని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 561 కోట్లకే యుద్ధ విమానాలు కొనుగోలు చేయగా ఈనాడు బిజెపి ప్రభుత్వం అవేయుద్ధ విమానాలను 1,671 కోట్లకు కొనుగోలు చేయటమేమిటని ఆయన ప్రశ్నించారు. దీనికి ప్రధానమంత్రి మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రిలయన్స్ వంటి కార్పోరేషన్ సంస్థలకు బిజెపి ప్రభుత్వం మేలు చేస్తుందని పెట్రోలు, డీజిల్‌పై రోజు రోజుకు ధరలు పెంచడమే కాకుండా ఇంకా భారీగా పెంచే ఆలోచనలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. నరేంద్ర మోడీ అబద్దపు మాటలతో గద్దెనెక్కారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఆంధ్ర రాష్ట్ర విభజన జరిగిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదా ,ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చడం జరుగుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం మొత్తం మీద సేవాదళ్ అన్నిచోట్ల విస్తరింపచేసి ప్రజల ప్రధాన సమస్యలపై పోరాడేందుకు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు జిల్లాల వారీగా నియోజకవర్గంలో సమస్యలను తెలుసుకునేందుకు పర్యటిస్తున్నామన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గెంజి సత్యారావు,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ప్రతి ఒక్కరికి పింఛన్లు , రేషన్‌కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరిబిల్లి పరి మాట్లాడుతూ త్వరలోనే ఇంటింటికి కాంగ్రెస్ పార్టీని చేపట్టి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# రైల్వే సమస్యలపై తెదేపా ఎంపీల ఆందోళన

నినాదాలు చేశారు.

రాష్ట్ర విభజన హామీల్లో ఒకటైన విశాఖ రైల్వేజోన్ అంశంపై కేంద్రం మోసం చేస్తోందని ఎంపీలు విమర్శించారు. రైల్వేజోన్ ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. గత నాలుగేళ్లలో రైల్వేకు సంబంధించి అనేక సమస్యలు జీఎం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ ఎలాంటి పరిష్కారం లేదని.. అర్థవంతంగా జరగని సమావేశాలు తమకు అక్కర్లేదని ఎంపీలు మండిపడ్డారు. ఈ సమావేశానికి 12మంది తెదేపా ఎంపీలు మాత్రమే హాజరయ్యారు. వైకాపా, భాజాపా నుంచి ఏ ఒక్కరూ సమావేశానికి రాలేదు.

### ఎంపీల అభిప్రాయాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తా: జీఎం

ఈ సమావేశంలో ఎంపీలంతా కొత్త రైల్వే జోన్ గురించి డిమాండ్ చేశారని, వారి అభిప్రాయాలను కేంద్రం, రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్తానని దక్షిణమధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ తెలిపారు. ఏపీలో రైల్వేకు సంబంధించి అభివృద్ధి చాలా వేగంగా జరుగుతోందని, జోన్ పరిధిలో ఆరు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తిరుపతి, నెల్లూరు, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, కర్నూలు స్టేషన్ల రూపురేఖలు మారనున్నాయని, వచ్చే ఏడాది మార్చికల్లా పనులు కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించడం వల్లే రైల్వే ప్రాజెక్టులు, మౌలిక వసతులు కల్పన వేగంగా జరుగుతోందన్నారు. మరో మూడేళ్లలో గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ పనులు పూర్తి అవుతాయని వినోద్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలో 142 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ ఈ ఏడాది పూర్తి చేస్తామన్నారు. అమరావతికి రైల్వే అనుసంధానంపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ముందుగా సింగిల్ లైన్ 85 కిలోమీటర్ల మేర వేస్తున్నామన్నారు. రైల్వే బోర్డు నుంచి నిధుల కోసం లేఖ రాశామని, అవసరాన్ని బట్టి రెండో లైన్ నిర్మాణం చేపడతామని వెల్లడించారు.

### గెలుపు కాదు.. మార్పు లక్ష్యం

దృష్టికి వచ్చిందన్నారు. ఆటోడ్రైవర్లు సంయమనం పాటించాలని ఆయన కోరారు. అనంతరం దళిత సంఘాల సభ్యులతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత తేజం కార్యక్రమం నిర్వహిస్తున్నా..దళిత, మురికి వాడల్లో వారి సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదోవ పట్టిస్తుండటంతో దళితవాడల్లో అభివృద్ధి కుంటుపడిందని పవన్‌కల్యాణ్ విమర్శించారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం, హమాలీ సంఘం, రెల్లీ సంక్షేమ సంఘం, దివ్యాంగుల సంక్షేమ సంఘం, పామాయిల్, కొబ్బరి, నిమ్మ రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### హింసతో మార్పు సాధ్యం కాదు : వెంకయ్య

పలికారు. అనంతరం శ్రీవారి సన్నిధికి చేరుకున్న ఉప రాష్ట్రపతి కొద్దినిమిషాల పాటు స్వామివారిని దర్శించుకున్నారు. సన్నిధి నుంచి ప్రదక్షిణంగా హుండీ వద్దకు చేరుకుని కానుకలు సమర్పించారు. అక్కడి నుంచి రంగనాయకుల మండపానికి చేరుకున్న ఆయనకు పండితులు వేదాశీర్వచనం పలికి శేషవస్త్రంతో సత్కరించారు. ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు కలసి స్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని, శ్రీవారి చిత్రాలతో ముద్రించిన 2019 క్యాలెండర్, డైరీలను అందజేశారు.

దర్శనానంతరం ఆలయం వెలుపలకు చేరుకున్న వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా స్వామివారి ఆశీస్సుల కోసం వచ్చినట్లు తెలిపారు. విధి నిర్వహణలో మరింత శక్తిని ప్రసాదించమని, భారతదేశ ప్రజలు సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికి సంతృప్తికర దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తితిదే యంత్రాంగాన్ని కోరినట్లు వివరించారు.

### ఉపాధి లేకుండా పోయింది

లేదని...మన రాజ్య వచ్చాకా మా సమస్యలు తీర్చాలనికూడా తండోపతండాలుగా కదిలి వాచ్చరు. కంపెనీ తమకు కనీస వేతనాలు అమలుచేయటం లేదని...మన రాజ్య వచ్చాకా మా సమస్యలు తీర్చాలని విన్నవించుకున్నారు. స్థానిక దేశం ఎమ్మెల్యే జిందాల్ యాజమాన్యం కుమ్మక్కై కార్మికులకు అన్యాయం చేస్తున్నారని బాహాటంగా విమర్శించారు. ఈ ప్రభుత్వం వల్ల కక్షసాధింపు చర్యలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అడుగడునా స్థానికులు సమస్యలను చెబుతూ ఉంటే చాలా ఓపిగ్గా వింటూ పాదయాత్ర ముందుకు సాగింది. తన రాజ్యంలో అందరి సమస్యలు పరిష్కరిస్తానని భరోసైఇ ఇస్తూ ముందుకు సాగారు. తుమ్మికాపల్లి, అడ్డుపాలెం, నిమ్మపాలెం, అప్పన్న పాలెం, గాంధీనగర్, గంగుపూడి జంక్షన్, ఎల్.కోట మండలం మల్లి వీడు, గోల్డ్‌స్టార్ జంక్షన్, జమ్మాదేవి పేట, రంగాపురం క్రాస్ రోడ్ మీదుగా రంగరాయపురం వరకు పాదయాత్ర సాగింది.

### అక్టోబర్ 9 నుంచి 17వ తేదీ వరకు బతుకమ్మ ఉత్సవాలు

విశ్వవ్యాప్తం చేయడానికి కమిటీ సూచనలు అందించాలని కోరారు.

ఢిల్లీ, ముంబయిలో హోర్డింగ్‌ల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కమార్ తెలిపారు. పండుగ ప్రాచుర్యం తీసుకురావడానికి విదేశీ వ్యవహారాల శాఖ సహకారం తీసుకుంటామని వెల్లడిచారు. పండుగను విశ్వవ్యాప్తం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం తెలిపారు. విమానాలు, శతాబ్ది రైళ్లలో మహిళలకు బుక్‌లెట్స్ పంచుతున్నామని పేర్కొన్నారు. అమెరికా, కెనడా, లండన్, దుబాయ్‌లో తెలంగాణ ప్రవాసుల సహకారంతో పండుగ నిర్వహిస్తామన్నారు. పారిశ్రామికవర్గాల సహకారంతో 100 ఫ్లోటింగ్ బతుకమ్మలు ఏర్పాటు చేస్తామన్నారు.

# ఆధార్‌పై సుప్రీం కీలక తీర్పు రేపే...

న్యూదిల్లీ: ఆధార్ రాజ్యాంగ బద్ధతపై రేపు సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించనుంది. దీనిపై గత మే నెలలో వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం నాలుగు నెలలుగా తీర్పును రిజర్వులో ఉంచింది. ఆధార్ రాజ్యాంగబద్ధతపై 27 పిటిషన్లు దాఖలు కాగా.. ఈ వ్యవహారాన్ని ప్రధాన న్యాయమూర్తి ముఖ్యమైనదిగా పరిగణించారు. జనవరిలో ప్రారంభమైన వాదన సుదీర్ఘంగా 38 రోజుల పాటు కొనసాగింది. దేశంలో దాదాపు 99 శాతం మంది ప్రజలకు జారీ చేసిన విశిష్ట గుర్తింపు సంఖ్య.. భారత పౌరుల ప్రాథమిక హక్కుల్లో ఒకటైన గోప్యత హక్కుకు భంగం కలిగించేలా ఉందని పిటిషన్లు దాఖలయ్యాయి. (వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు అని గతేడాది సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది) వివిధ సంక్షేమ పథకాలు, బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డులు, టెలికాం సర్వీసులు వంటి వాటికి భారత ప్రభుత్వం ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పిటిషనర్లు విభేదించారు. పౌరుల వేలిముద్రలు, ఐరీస్‌తో ఉన్న ఆధార్ డేటా బేస్‌ను ప్రైవేటు వ్యక్తులు దుర్వినియోగ పర్చే అవకాశముందని పిటిషనర్లు వాదించారు. దీనికి వారు కొన్ని ఉదాహరణలు చూపడం అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. అయితే అవినీతిని నిరోధించడం, నిధులు పక్కదారి పట్టకుండా నేరుగా లబ్ధిదారులకు చేరాలనే ఉద్దేశంతోనే ఆధార్ అనుసంధానం చేపట్టామని కేంద్రం తెలిపింది. ఆధార్ డేటా భద్రంగా ఉంటుందని ఎట్టిపరిస్థితుల్లోనూ హ్యాక్ చేయడం కుదరదని ప్రభుత్వంతోపాటు విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐఏడీఐ) చెబుతున్నాయి.

# శుభవార్త చెప్పిన అరుణ్ జైట్లీ



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇచ్చిన రుణాల తిరిగి చెల్లింపులు పుంజుకున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. మొండి బాకీలు, నిరర్థక ఆస్తులు తగ్గినట్లు తెలిపారు. అనేక సంవత్సరాల నుంచి పోగుపడిన నిరర్థక ఆస్తులు ప్రభుత్వ రంగ బ్యాంకులకు సవాలుగా మారాయన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరుపై ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు.

అయితే ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్ట్‌సీ కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత రుణాల తిరిగి చెల్లింపులు పుంజుకున్నాయని చెప్పారు.

రుణాలను తిరిగి చెల్లించని సంస్థల ఆస్తులను వేలం వేయాలని ఈ కోడ్ చెప్తున్న సంగతి తెలిసిందే.

రికవరీలు మెరుగుపడ్డాయని, రుణాలను ఇవ్వడంలో బ్యాంకుల సామర్థ్యం కూడా చాలా బాగుందని జైట్లీ తెలిపారు. క్రెడిట్ గ్రోత్ ఎగబాకిందన్నారు. ఆర్థిక వ్యవస్థకు సంబంధించినంత వరకు మంచి వృద్ధి దశలో ఉన్నట్లు తెలిపారు. వినియోగం కూడా పెరుగుతోందని, బ్యాంకింగ్ కార్యకలాపాలు కూడా పుంజుకుంటున్నాయన్నారు.

# చంద్రబాబు అమెరికా పర్యటనలో కీలక ఒప్పందం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమెరికా పర్యటనలో మరో భారీ ప్రాజెక్టు రాష్ట్రంలో ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది. రూ.727 కోట్లతో ఏపీలో సోలార్ బ్యాటరీ తయారీ ప్రాజెక్టు నెలకొల్పేందుకు ట్రైటన్ సోలార్.. ఈడీబీతో ఈమేరకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎలక్ట్రిక్ వాహనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు సౌర బ్యాటరీల ప్రాజెక్టువైపు దృష్టి సారించింది. సౌర విద్యుత్ పరికరాల తయారీలో పేరున్న ట్రైటన్ సోలార్ ఆంధ్రప్రదేశ్‌లో సోలార్ బ్యాటరీ తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది.

అమెరికా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు, అధికారుల బృందంతో ట్రైటన్ సోలార్ సంస్థ చర్చలు జరిపింది. ప్రాజెక్టు ఏర్పాటుకు ఆ సంస్థ ఛైర్మన్ హిమాంశు పటేల్, మేనేజింగ్ పార్టనర్ నంద శాండిల్య- పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈవో జాస్తి కృష్ణకిశోర్‌ల మధ్య సీఎం సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్లాంట్ ఏర్పాటుకు 100 నుంచి 200 ఎకరాల భూమి అవసరమవుతుందని ఆసంస్థ ప్రతిపాదించింది. సౌర బ్యాటరీని తయారు చేయడానికి నానో టెక్నాలజీ, లిథియం పాలిమర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వాహనాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని, దీనిలో భాగంగా సౌర బ్యాటరీలు ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటాయని ముఖ్యమంత్రి అన్నారు. దీని వల్ల వాయుకాలుష్యం తగ్గడమే కాకుండా, ప్రజలకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామమని, నవ్యాంధ్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏ.యూ. బంద్-వై.యస్.ఆర్.యస్.యు.



విశాఖపట్నం : విద్యారంగ సమస్యల పరిష్కారానికై వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా ఆంధ్రాయూనివర్శిటీలో ముందుగా ఆర్ట్స్ కళాశాల, సైన్స్ కళాశాల, లా-కళాశాల, ఫార్మసీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, మహిళా ఇంజనీరింగ్ కళాశాలలు బంద్ నిర్వహించడం జరిగింది. క్లాసులు బంద్ నిర్వహించిన అనంతరం అడ్వాన్స్‌డ్ సైన్స్ భవన్, స్టాటిస్టిక్స్ భవనం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురీఎంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. ప్రభుత్వ కళాశాలలో గిరిజన, గురుకుల కస్తూరిబా గాంధీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. డిగ్రీ విద్యార్థులకు మెగా సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలి. పెరిగిన ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల ఫీజులు తగ్గించాలి. జి.ఓ.35ను రద్దుచేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీచేయాలి. ఎ.పి. సెంట్రల్ యూనివర్శిటీలు వెంటనే ప్రారంభించాలి. ఇస్కాన్ భోజనాన్ని రద్దుచేసి పోషకాహారం అందించాలి. హాస్టల్స్‌లో విద్యార్థులకు పెండింగ్‌లో వున్న స్కాలర్‌షిప్ ఫీజురీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలి. పై డిమాండ్ల వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షులు బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్‌బాబు, ఎమ్.సురేష్, ఎమ్.కళ్యాణ్, సుధీర్, జోజి, రంజిత్, గౌరీశంకర్, క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ, లీలాక్రిష్ణ, సాయికిరణ్, హరీష్, వినీష్, బాలాజీ, శంకర్, రాజేష్, మూర్తి, ఆనంద్ మరియు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం విశేష స్పందన




సాగర్‌నగర్ : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి మంగళవారం 50వ వార్డు గంగవరంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారుఅన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు..డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రోగులకు వైద్యసేవలు అందించారు.పరిసరాల పరిశుభ్రత వలన కలగే ప్రయోజనాలను వివరిస్తూ స్థానికులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవరం దంత పరీక్షలు 250 మందికి, కంటి వైద్య పరీక్షలు 250 మందికి, స్త్రీ సంబంధిత పరీక్షలు 300 మందికి, సాధారణ పరీక్షలు 250 మందికి నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు చలసాన గాంధీ, కొల్లి రత్నకుమారి,ట్రస్ట్ నిర్వాహకులు లేళ్ళ కోటేశ్వరావు,ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు,దొడ్డి రమణ, జి.అమ్మోరు. తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే పాటించడంతో నే దోమల నివారణ సాద్యం .....

### జీవీఎంసీ అదనపు కమిషనర్ ( ఫైనన్స్ ) మనోహర్



కంచరపాలెం : ప్రజలు డ్రై డే పాటించడంతో నే పూర్తి స్థాయి లో దోమల నివారణ సాద్యమని జీవీఎంసీ అన్నారు . ఈమేరకు దోమలపై దండయాత్ర కార్యక్రమం లో బాగంగా జీవీఎంసీ 40 వ వార్డు పరిది మర్రిపాలెం రైల్వే క్వాటర్స్ , గ్రీన్ గార్డెన్స్ , శ్రీ హర్ష నగర్ తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం ఆయన సందర్శించారు . పారిశుద్య కార్మికుల పనితీరును స్థానికులకు అడిగితెలుసుకున్నారు . ఈసందర్బంగా దోమల నివారణ పై తీసుకోవల్సిన జాగ్రత్తలను స్థానికులకు వివరించారు . ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా వ్యాధికి కారణమైన క్రిమి అతి సూక్ష్మామైందని ఈ వైరస్ ఏడిస్ , ఈజిప్టి జాతి దోమల ద్వార రోగగ్రస్తుల నుండి ఆరోగ్య వంతులకు సంక్రమిస్తుందన్నారు .

ఈ దోమలు సాదారణంగా పగటి పూట కుడతాయని ఈ వ్యాది సోకినవారి వున్నట్లుండి తీవ్రమైన జ్వరం రావటం , తలనొప్పి ముఖ్యంగా నొసటిపై ఎక్కువగా నొప్పి ఉంటుందని అలాగే కీళ్ళ నొప్పులు , ఒంటిపై ఎర్రటి ధధ్దుర్లు రావడం వ్యాది లక్షణలన్నారు .

కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వ్యాది బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు . ముఖ్యంగా ఇంటి లోపల బయట నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని అదే విదంగా వాడకం నీటి తొట్టెలను ప్రతి మూడు రోజుల కొకసారి శుభ్ర పరుచుకోవాలని ఇంట్లో తప్ప కుండా దోమల తెరను ఏర్పాటు చేసుకువలని జ్వరం వచ్చిన వెంటనే అశ్రద్ధ చేయకుండా రక్త పరిక్షలు చేసుకోవాలని సూచించారు .అంతకుముందు మర్రిపాలెం తదితర ప్రాంతల్లో ఫాగింగ్ నిర్వహించారు . కార్యక్రమంలో చీప్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్ , జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి , సహాయక వైద్యధికారి మురళీ మోహన్ , డి.ఈ శ్రీనివాష్ , తదితరులు పాల్గున్నారు .

# జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు మెరుగైన సేవలను అందిస్తున్నాయి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు వాణిజ్య బ్యాంకుల కన్న మెరుగైన సేవలను అందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మర్రిపాలెం వద్ద గల డిసిసిబి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన 49వ మహాజన సభ సమావేశానికి పర్సన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సంక్షేమం కోసం వారి ఆదాయాన్ని పెంచే ఉద్దేశ్యంతో సహకార బ్యాంకులు పనిచేస్తున్నాయన్నారు. జిల్లా సహకార సంఘ అధ్యక్షులు, సభ్యులు సమన్వయంతో ముందుకు వచ్చి వారి సలహాలను, సూచనలను అందజేయడం ద్వారా సహకార బ్యాంకుల అభివృద్ధికి దోహదం చేయాలన్నారు.

మహాజన సభలో సభ్యులు పలు అంశాలను లేవనెత్తారు. జిల్లా కలెక్టర్ సభ్యులు లేవనెత్తిన అంశాలపై మాట్లాడుతూ కార్యక్రమ ఎజెండాకు సంబంధించి ముందుగా సభ్యులకు పంపే విధంగా సిఇఓను ఆదేశించడం జరిగిందన్నారు. మినిట్స్‌కు సంబంధించి రికార్డులు, అవకతవకలు మరల పునరావృతం కాకుండా పారదర్శకంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లాస్థాయిలో సమీక్షించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా క్రాప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి కూడా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మార్క్‌ఫెడ్‌తో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. డిసిసిబి ఛైర్మన్ డివిఎస్ వర్మ మాట్లాడుతూ 49వ మహాజన సభలో 27-3-2018 నాటికి ఐదు తీర్మానాలను ఆమోదించడం గూర్చి, 2017-18 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు డిపాజిట్లు గత సంవత్సరం కన్న రూ.59.32 కోట్లు పెరుగుదల నమోదైనదన్నారు. రుణాలకు సంబంధించి 2017-18 సంవత్సరంలో రబీ పంటకు ర ఊ.172.53 కోట్ల స్వల్పకాలిక పంట రుణాలను, రూ.24.16 కోట్లను దీర్ఘకాలిక రుణాలు అనగా ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎస్‌హెచ్ గ్రూపులకు ఉద్యోగుల సహకార సంఘాలకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ప్రమాద బీమా సౌకర్యం, రైతు రుణ విమోచన పథకం, దీర్ఘకాలిక అప్పుల పథకం, ప్రధానమంత్రి బీమా పథకం, అటల్ పెన్షన్ యోజన పథకాలను నిబంధనలకు అనుగుణంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కో-ఆపరేటివ్ శాఖ అధికారి స్వరూపారాణి, జిల్లా కేంద్ర సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

### పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కోరుతూ

# సింహాచలం బంద్

### - బంద్ విజయవంతం - భారీ ట్రాఫిక్ జామ్ - నాయకులు అరెస్ట్ స్టేషనుకి తరలింపు



సింహాచలం : సింహాచలం చుట్టుప్రక్క గ్రామాల పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కోరుతూ సిపిఎం ,జనసేన, సమైక్యప్రజా రైతుసంక్షేమ సంఘం సింహాచలంలో వకరోజు బంద్ కి పిలుపునిచ్చాయి .ఈ సందర్బంగా ఉదయం నుంచే మూడుపార్టీల నాయకులు కార్యకర్తలు సింహాచలంలో ని వాణిజ్యసముదాయాలు హోటల్స్ షాపులు బ్యాంకులు మొదులుగు వాటిని దగ్గరుండి మూయించివేశారు అనంతరం మెయిన్రోడ్డులో మనవహారంగా ఏర్పడి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు ఈ సందర్బంగా ఎక్కడివాహనాలు అక్కడే నిల్చిపోయి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడినది .అనంతరం సింహాచలం కొండపైకివెళ్ళు ఘాట్ రోడ్ టోల్ గేట్ దగ్గర మూడుపార్టీల నాయకులు రోడ్డుకి అడ్డంగా కూర్చొని కొండపైకి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు ఈ సందర్బంగా భారీగా ట్రాఫిక్ జామ్ అవటంతో భక్తులు సామాన్యులు ఇబ్బంది పడ్డారు ఈ సందర్బంగా నాయకలు నినాదాలుచేస్తూ మొన్న అసెంబ్లీలో 1996 -97 ఎం ఆర్ ఓ లు దుర్మార్గంగా ఇచ్చారని అన్నారు కాబట్టి ఏ మ్మెల్యే లు ప్రభుత్వం ద్వారా ఆ పట్టాలు రద్దుచేసి రైతులకు ఇళ్ల స్థల యజమానులకు న్యాయం చేయలని కోరారు భారీగా నినాదాలతో హోరెత్తించారు భారీగా ట్రాఫిక్ జామ్ అందోళనలు ఉదృతమవటం తో ఇంతలో పోలీస్ లు అక్కడకి చేరుకుని నాయకులను కార్యకర్తలను అరెస్టుచేసి స్టేషనుకి తరలించారు ఈ బంద్ లో సిపిఎం నగర కార్యదర్శి డా బి రంగారావు ,కార్యవర్గసభ్యులు ఆర్ కె ఎస్ వి కుమార్ ,జనసేన భీమిలీ నియోజకవర్గ ఇంచార్జి ఆలివర్ రాయ్ ,జనసేన 72 వ వార్డ్ నాయకులు కాపు సుకుమార్ ,విజయరామరాజు .సమైక్యప్రజా రైతుసంక్షేమ సంఘం కార్యదర్శి టీ వి కృష్ణంరాజు ,ఉపాధ్యక్షులు సి హెచ్ ఎస్ ఎస్ గోపాలకృష్ణ ,వై కె నాయుడు సహ్యాకార్యదర్శి ఎస్ సత్యనారయణ మాజీ కార్యదర్శి శాస్త్రి తాతారావు ,ఎస్ రాజు,యన్ సూర్యా రావు ,ఓం శివ తదితరులు పాల్గొన్నారు.



## జిప్లస్-3 ప్లాట్‌కు లాటరీ వాయిదా

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలో నివసిస్తున్న పట్టణ పేద ప్రజలకు పిఎంఎవై కింద రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జిప్లస్3 అపార్టుమెంట్ గృహాలలో 300 చదరపు అడుగుల ప్లాట్లకు కేటాయింపునకు ఈ నెల 30న జరగాల్సిన లాటరీ కార్యక్రమం వాయిదా పడినట్లు మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర తెలిపారు. త్వరలో వాయిదా తేదీని ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.

## నేటి నుంచి ప్రతీ ఇంటికి తాగునీరు

గొలుగొండ : గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు తెలిపారు. బుధవారం నుంచి ప్రతీ ఇంటికి తాగునీరు సరఫరా చేయనున్నామన్నారు. కొంత కాలంగా కొత్తమల్లంపేటలో మరమ్మత్తుకు గురైన పైపులను పంచాయతీ అధికారులు బాగు చేయించారు. గ్రామంలో సుమారు 2వేల మందికి పైగా జనాభా ఉంటున్నారు. తాగునీటి అవసరాలకు సరిపడా మంచినీటి పథకాలున్నా పైపులైన్లు మరమ్మత్తులకు గురికావడంతో తరచూ తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పంచాయతీ అధికారులు మరమ్మత్తులు పనులు చేపట్టారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నర్సీపట్నం : ఈ నెల 26న నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నామని నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ చైర్ పర్శన్ చింతకాయల అనిత అధ్యక్షతన జరిగే సమావేశానికి కౌన్సిలర్లు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమౌతుందని తెలిపారు.

## దోమల నివారణకు గ్రామాల్లో ఫాగింగ్

రోలుగుంట : ఎంపిడిఒ శచీదేవి ఆదేశాల మేరకు గ్రామాల్లో దోమల నివారణ కార్యక్రమాలను పంచాయతీ కార్యదర్శులు చేపట్టారు. దీనిలో భాగంగా ఇప్పటికే కాలువల్లో పూడికలు తీయించి వీధుల్లో చెత్తను దూరంగా డంపింగ్ చేయించారు. కాలువల్లో దోమల నివారణ మందు స్ప్రేయింగ్ చేయిస్తున్నారు. ఉదయం 5 నుంచి 7 గంటల వరకూ, సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకూ ఫాగింగ్, స్ప్రేయింగ్ నిర్వహిస్తున్నట్లు కార్యదర్శులు తెలిపారు.

## పురపాలక అభివృద్ధికి సమన్వయ సంఘం

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడానికి సంకల్ప సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్‌విడిఎస్ స్వచ్ఛంధ సంస్థ అధినేత జోగినాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనికి తులసి సంకల్ప సమన్వయ సంఘంగా పేరు పెట్టామన్నారు. ప్రజలకు, మున్సిపాలిటీకి మధ్య ఈ సంఘం సభ్యులు వారధిగా ఉంటారన్నారు. సంఘం విధులు బాధ్యతను స్థానిక మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాదరావు వివరించారు.

## కొయ్యూరు పోలీసులు అప్రమత్తం

కొయ్యూరు : అరకు ఎమ్మెల్యే సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమను మావోయిస్టులు హతమార్చిన నేపథ్యంలో కొయ్యూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. మావోయిస్టుల హిట్‌లిస్ట్‌లో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులంతా సురక్షిత ప్రాంతానికి తరలిపోవాలంటూ కొయ్యూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నోటీసులు జారీ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట విస్తృతంగా తనిఖీలు చేశారు. తమకు సమాచారం ఇవ్వకుండా మారుమూల ప్రాంతాల్లో పర్యటించవద్దని నేతలను హెచ్చరించారు.

## ఉత్సాహవంతంగా సిఎం కప్ క్రీడా పోటీలు

రావికమతం : సిఎం కప్ క్రీడా పోటీలు మండలంలో ఉత్సాహవంతమైన వాతావరణం జరుగుతున్నాయి. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఆటల్లో తమ సత్తా చాటారు.

బాలుర విభాగంలో అండర్-14, అండర్-17 పూర్తి చేసుకొని, బాలికల విభాగంలో అండర్-14 పూర్తయింది. మంగళవారం అండర్-17 బాలికల పోటీలు జరిగాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలను నియోజకవర్గస్థాయి పోటీలకు పంపిస్తామని ప్రధానోపాధ్యాయులు తెలుపుతున్నారు.

విజయభాను

## సంపాదకీయం

# రాఫెల్ వివాదం

ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేస్తున్న రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందం దేశంలోనే ఇప్పటి వరకు అతి పెద్ద రక్షణ కుంభకోణంగా ఆరోపణలను ఎదుర్కొంటున్నది. దేశ రక్షణకు సంబంధించిన కొనుగోళ్ళు అవినీతిమయం కావడం, రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా మార డం ప్రమాదకర పోకడ. గతంలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం బోఫోర్స్ కొనుగోళ్ళ విషయమై అప్రతిష్ఠపాలైంది. ఇప్పుడు రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం కూడా ఇదే తీరులో మోదీ ప్రభుత్వంపై అనుమానాలకు తావిస్తున్నది. యూపీఏ ప్రభుత్వం ఒక యుద్ధ విమానం ఖరీదు 526 కోట్ల రూపాయలుగా నిర్ణయిస్తే, మోదీ ప్రభుత్వం ఒక్కోదానికి 1, 670 కోట్లు పెడుతున్నదని ఆరోపిస్తున్నది. ఈ ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని అంటున్నది. అయితే ఈ వివరాలను రహస్యంగా పెట్టాలని ఫ్రాన్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో ఉన్నందు వల్ల బయట పెట్టడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం అంటున్నది. ముందు అనుకున్న ప్రకారం- ప్రభుత్వ సంస్థ అయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)ను భాగస్వామిగా చేర్చకుండా, ఆ స్థానంలో ప్రైవేటు సంస్థ అయిన రిలయన్స్ డిఫెన్స్‌ను ఎందుకు తెచ్చినట్టని రాజకీయపార్టీల నుంచే కాకుండా భిన్నవర్గాల నుంచి విమర్శలు వస్తున్నాయి. మన దేశంలో రాఫెల్ ఒప్పందంపై జోరుగా వివాదం సాగుతుండగానే, ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోలాండ్ చేసిన వ్యాఖ్య మరింత సంచలనాత్మకమైంది. భారత ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదన మేరకే రిలయన్స్ డిఫెన్స్ కంపెనీతో దసాల్ట్ కంపెనీ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నదని హోలాండ్ తెలిపారు. భారత ప్రభుత్వ సూచనే కనుక తమకు వేరే అవకాశం లేకపోయిందని ఆయన అన్నారు. హోలాండ్ ప్రకటన భారత ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతుందనేది తెలిసిందే. అందుకనే ఈ ఒప్పందాన్ని కాపాడుకునేందుకు ఫ్రెంచి ప్రభు త్వం వెంటనే స్పందించింది. ఈ ఒప్పందంలో రెండు దేశాల ప్రభుత్వాల ప్రమేయం లేదని పూర్తిగా వ్యాపార ఒప్పందమని ఫ్రాన్స్ వివరణ ఇచ్చింది. రిలయన్స్ డిఫెన్స్ సంస్థను భాగస్వామిగా చేసుకోవడం తమ నిర్ణయమే అని దసా ల్ట్ కంపెనీ సమర్థించింది. మన రక్షణ శాఖ కూడా ఇదే రీతిలో తమ ప్రమేయం లేదని పేర్కొన్నది. కానీ ఇవేవీ రాఫెల్ ఒప్పందంపై నెలకొన్న అనుమానాలను తొలిగించలేకపో యాయి. ఈ ఒప్పందంపై వివాదం ఇక్కడితో ముగిసిపోయే సూచనలు కూడా లేవు. బోఫో ర్స్ విషయంలో జరిగినట్టు విదేశాలలోని ఎవరో ఒకరు లేదా ఏదో ఒక సంస్థ తాప తాప కు కొంత సమాచారాన్ని బయటపెడుతూ ఉంటుంది. లేదా ఎవరో ఒకరు ఏదో ఒక వ్యాఖ్య చేసినప్పుడల్లా వివాదం భగ్గుమంటూ ఉంటుంది. ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు హోలాం డ్ ఈ ఒప్పందానికి భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనే కారణమని మాత్రం చెప్పారు. అంతకుమించిన వివరాలు ఇవ్వలేదు. భవిష్యత్తులో ఆయన తమకు భారత ప్రభుత్వం నుంచి సూచన ఏ రూపంలో లేదా ఎవరి నుంచి వచ్చిందో చెబితే దుమారం చెలరేగవచ్చు. కాంగ్రెస్ పార్టీ కూడా తమను బోఫోర్స్ పేరుతో ఎంత వెంటాడారో, ఇప్పుడు రాఫెల్ విషయంలో అంత గా వెంటబడాలని ఉబలాటపడుతున్నట్టు కనిపిస్తున్నది. రాఫెల్ ఒప్పందం వివాదంలో వాస్తవాలు బయటపడటం కష్టం. అయితే కొన్ని కాదనలేని వాస్తవాలు మాత్ర కళ్ళెదుట కనిపిస్తున్నాయి. ప్రధాని మోదీ ఫ్రాన్స్ పర్యటనలో ఉన్నప్పుడు, తనకు ఫ్రాన్స్ అధ్యక్షుడు హోలాండ్‌కు మధ్య 36 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు అంగీకారం కుదిరినట్టు 2015 ఏప్రిల్ పదవ తేదీన ప్రకటించారు. కానీ అప్పటికి ఈ ఒప్పందాన్ని క్యాబినెట్ రక్షణ వ్యవహారాల కమిటీ ఆమోదించనే లేదు. అంటే మొదట ప్రధాని అంగీకరించిన తరువాత కమిటీ లాంఛనంగా ఆమోదం తెలిపింది. రిలయన్స్ డిఫెన్స్ అనే సంస్థను ఒక కంపెనీగా రిజిస్టర్ చేసిన దాదాపు రెండు వారాలకే అది ప్రతిష్ఠాత్మక ఫ్రెంచి కంపెనీ దసాల్ట్‌తో ఒప్పందం కుదుర్చుకొని భాగస్వామిగా మారిపోయింది. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం ఒక వ్యాపార సంస్థకు అనుకూలంగా వ్యవహరించిందనే ఆరోపణలకు తావేర్పడ్డది. ఇదే సందర్భంలో మరొక వాస్తవం కూడా గుర్తించదగినది ఉన్నది. నాడు బోఫోర్స్ కొనుగోలు ఒప్పందంపై ఎంత దుమారం చెలరేగినా, బోఫోర్స్ తుపాకీ పనితనం మాత్రం సందేహాతీతమైనది. అన్నివిధాలా పరిశీలించిన తరువాతనే ఆ కంపెనీతో ఒప్పందం కుదిరింది. ఇప్పుడు ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేస్తున్న రాఫెల్ యుద్ధ విమానం కూడా ఇతర కంపెనీలకు చెందిన ఆ శ్రేణి యుద్ధ విమానాల తో పోలిస్తే సాటిలేనిదని గుర్తింపు పొందినది. మన రక్షణ బలగాల పోరాట పటిమ ద్విగుణీకృతమవుతుంది. ఆనాడు బోఫోర్స్ విషయంలో దుమారం చెలరేగడం వల్ల వాటి కొనుగోలును నిలిపివేయవలసి వచ్చింది. మన దేశ రక్షణకు అవసరమైన ఆయుధ సామాగ్రిని కొన్నప్పుడల్లా ఏదో వివాదం చెలరేగడం కొనుగోళ్ళు ఆగిపోవడం మంచిది కాదు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్

శ్రీకాకుళం : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ చౌదరి ధనలక్ష్మి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 2,4,3, స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. 1,5,6 మరియు 7వ స్థాయీ సంఘ సమావేశాలు కోరం లేక వాయిదా పడ్డాయి. 2,4, స్థాయి సంఘు సమావేశాలు జిల్లా పరిషత్ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి ఆధ్వర్యంలోను, 3వ స్థాయీ సంఘ సమావేశం జిల్లా ప్రాదేశిక సభ్యురాలు వెలమల సుగుణ ఆధ్వర్యంలోను జరిగాయి. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, వర్షాకాలం కారణంగా ప్రబలుతున్న వైరల్ జ్వరాలు, డెంగ్యూ జ్వరాలపై ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని తెలిపారు. ఇందు నిమిత్తం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు తప్పని సరిగా అందుబాటులో వుండాలని తెలిపారు. ఎ.ఎన్.ఎం.లు సక్రమంగా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్లేట్లెట్లు తగ్గిపోతున్నాయని అనవసరంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ప్రైవేటు వైద్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. ప్రజలకు ఆరోగ్య అలవాట్లపై అవగాహన కలిగించాలన్నారు. అనంతరం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు సంబంధించి, జాతీయ రహదారుల వద్ద మద్యం దుకాణాలను నడుపరాదన్నారు. విద్యా శాఖలో నిర్వహిస్తున్న కంటి పరీక్షలపై వివరాలు అడుగగా, విద్యాశాఖాధికారి మాట్లాడుతూ, జిల్లాలో 4400 మంది హైస్కూలు పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించగా, 1995 మందికి కళ్ళద్దాలు అవసరమైనట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. డా.మెండ ప్రవీణ్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం నుండి ప్రైవేటు పాఠశాలలతో సహా ప్రాథమిక స్థాయి పాఠశాల విద్యార్థులకు కూడా నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించవలసినదిగా జిల్లా కలెక్టరు ఆదేశించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 11 నుండి 18 సం.ల వయస్సుగల కౌమార దశకు వచ్చిన ఆడపిల్లకు రక్తపరీక్షలు నిర్వహించడం జరిగిందని, 9 శాతం కన్నా హిమోగ్లోబిన్ తక్కువ వున్న వారికి రాగి లడ్డు, నువ్వుండ అందించడానికి నాంది అనే కార్యక్రమాన్ని జిల్లాలో కలెక్టరు ఆదేశాను సారం అమలు చేయడం జరుగుతున్నదని వివరించారు. సర్వశిక్ష అభయాన్ ద్వారా యూనిఫారాల సరఫరా, ప్రహారీ గోడల నిర్మాణం, శిథిలమైన పాఠశాల భవనాల పై తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. శిథిలమైన పాఠశాల భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, మోడల్ హైస్కూల్స్ లో మంచినీటి సరఫరా సక్రమంగా చేపట్టాలని సూచించారు. ఎన్.టి.ఆర్.జలసిరి పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలని చెప్పారు. పంట కుంటల లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. పరిశ్రమలు నిర్వహించడానికి ప్రభుత్వం ఇచ్చే రాయితీ వివరాలను ప్రజలకు తెలియచేసి వారికి పరిశ్రమలపై పూర్తి అవగాహన పెంపొందించాలని సూచించారు. చంద్రన్న పెళ్ళి కానుక ద్వారా అర్హులందరూ లబ్ది పొందడానికి మీడియా ద్వారా అవగాహన కలిగించాలని సూచించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రత్యేక అధికారులు లేని గ్రామాలలో వారిని తక్షణమే నియమించాలని పంచాయితీ శాఖను ఆదేశించారు.

3వ స్థాయీ సంఘ సమావేశం జిల్లా ప్రాదేశిక సభ్యురాలు వెలమల సుగుణ ఆధ్వర్యంలో జరిగింది. అటవీ శాఖ, ఉద్యానవన శాఖ, మత్స్య శాఖ, మార్కెటింగ్, పట్టు పరిశ్రమ, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖలపై సమీక్షించారు. అటవీ ప్రాంతాలలో నిర్వహిస్తున్న క్వారీయింగ్ పై అధికారులు పర్యవేక్షించాలని, జూలై, ఆగస్టు నెలలలోనే మొక్కలను అందచేయాలని ఉద్యానవన శాఖ అధికారులను అధ్యక్షురాలను ఆదేశించారు. రైతులకు పంపిణీ చేసిన సాంబమసూరి విత్తనాలు మొలకెత్తే సమయానికి వేరే రకంగా పండుతున్నాయని సభ్యులు అధ్యక్షుల దృష్టికి తీసుకురాగా, వాటిపై శాస్త్రవేత్తలు పరిశీలన జరిపనున్నట్లు అధికారులు తెలిపారు

ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.నగేష్, డిప్యూటీ సి.ఇ.ఓ. ఎం.ప్రభావతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చెంచయ్య, విద్యాశాఖాధికారి ఎం.సాయిరాం, వయోజన విద్య ఉపసంచాలకులు కృష్ణమూర్తి, సర్వశిక్ష అభయాన్ ప్రాజెక్టు అధికారి ఎస్.త్రినాధరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వ యకర్త, డా.సూర్యారావు, డా.మెండ ప్రవీణ్,వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు జి.రామారావు, అటవీశాఖాధికారి, మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు వి.కృష్ణమూర్తి, జిల్లా ప్రాదేశిక సభ్యులు, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, తదితరులు హాజరైనారు.

# నేడు అరసవల్లి దేవస్థానాల హుండీల లెక్కింపు కార్యక్రమం

శ్రీకాకుళం : నేడు అరసవల్లి దేవస్థానాల హుండీలను తెరుచుటకు నిర్ణయించినట్లు దేవాదాయ శాఖ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణ అధికారి అరసవల్లి డి.వి.వి.ప్రసాద రావు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 8 గం.లకు దేవాదాయ శాఖ వారి సమక్షంలో ఆలయ అనువంశిక ధర్మ కర్త,అర్చకులు సమక్షంలో భక్తులు, గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరుచుటకు నిర్ణయించినట్లు సహాయ కమీషనరు ఆ ప్రకటనలో తెలియచేసారు. భక్తులు గమనించవలసినదిగా కోరారు.

# రఫేల్ ఒప్పందంపై శరద్ పవార్ స్ట్రాంగ్ డిమాండ్

న్యూఢిల్లీ : రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందంపై వివాదం తీవ్రమవుతున్న నేపథ్యంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ స్పందించారు. రఫేల్ యుద్ధ విమానాల ధరను వెల్లడించడం ప్రమాదకరం కాదన్నారు. యూపీఏ హయాంలో పార్లమెంటులో బీజేపీ నేతలు రఫేల్ గురించి మాట్లాడారని తెలిపారు.

వారు చేసిన డిమాండ్లు తనకు గుర్తు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ సహా బీజేపీ నేతలు ఈ సమాచారాన్ని పూర్తిగా వెల్లడించాలని అప్పట్లో డిమాండ్ చేశారని పేర్కొన్నారు.





# ఘనంగా నల్లగొండమ్మ తల్లి పండుగ

నాతవరం : మండలంలోని డి.యర్రవరం నల్లగొండమ్మ తల్లి పండుగను మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకొనేందుకు ఇటు విశాఖజిల్లా నుండి అటు తూర్పుగోదావరి జిల్లాల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పండుగ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం పండుగను పురస్కరించుకొని గుర్రపు పందాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## కవి సమయం

### ఇబ్బందే

ఉన్నత చదువులు చదివేము-ఫలితం అంతంతే...?
కొందరు వరకే ఫలితం ఇంతంతే...
కమ్మరి శాల్లో సమ్మెట్టేద్దామంటే... పనిలేదు
మోపులు మోస్తామంటే... చేతారపని కరువే...
'కబలం' రెండు పూటలు కలిమేది?
సవ్యంగ పాలన విధానం విధులేవి?
ఓటులు రాజ్యం వ్యాపారం
ఆకాశం తాకిన ధరలే...
చూద్దాం ఎన్నాళ్ళో - బతికి నన్నాళ్ళు...
మారేదంది- ముందుంది
ఆ... జనాలతో నడుస్తుంది
సుభిక్ష పాలన అంటుంది
మత్తుకు (నిసానీరు) అలవాటు - కొందరంటు
అనారోగ్యాలుతో వారంటు- మందులు మింగుట కర్మంటు
శాస్త్రవేత్తలు విజ్ఞాననం - ఎన్నెన్నో విధాలు
ప్రపంచానికే వెలుగులు - వారి మార్గాలు
దేవతలంత ఎప్పుడు భారత పుడిమిన అడుగులు పెడతారు
భారత భూమికి మోక్షం పడుతుందంటాము
అమ్మ, నాన్న మాటలు తగ్గి
మమ్మీ, డాడి మాటలు పెరిగి
మాట, మాట ఫలుకులకు
ఆంగ్ల పదాలే జోరంటు
ఇదేమి తంటా...
మన తెలుగుభాష పోతుంది మన యింట

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం:9290839512

# పంచాంగం

| మాసం : భాద్రపద; తిథి :బహుళ పాడ్యమి ఉ.8.14; రేవతి రా.2.20; మ.వ.1.50ల 3.30. | బుధవారం 28-09-2018 |
|---|---|

**మేషం:** వైద్యులకు శస్త్రచికిత్సలలో ఏకాగ్రత మెళకువ చాలా అవసరం. ఉద్యోగస్తులు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. **వృషభం :** మీ చుట్టు ప్రక్కల వారితో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. స్త్రీలకు దైవ, పుణ్యకార్యాల పట్ల ఆసక్తి పెరుగు తుంది. సిమెంటు, కలప, ఇటుక వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం :** ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. సోదరి, సోదరులతో ఉల్లాసంగా గడుపు తారు. దైవ దర్శనాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆత్మస్థైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. **కర్కాటకం :** బ్యాంకుల్లో మీ పనులకు స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. ఇతరులకు వాహనం ఇవ్వటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అకాల భోజనం, విశ్రాంతి లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. స్థిరాస్తి విక్రయానికి ఆటంకాలు తొలగి పోగలవు. చెప్పుడు మాటలకు ప్రాధాన్యమివ్వటం మంచిది కాదని గ్రహించండి. **సింహం :** సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. సినిమా, సంగీత, నృత్య కళాకారులకు సన్మానాలు వంటివి జరుగుతాయి. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. స్త్రీలకు టి.వి కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు అందుతాయి. **కన్య :** మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. పాత వస్తువులను కొని సమస్యలు తెచ్చుకోకండి. స్త్రీలకు అయిన వారి ఆరోగ్యం కలవరపరుస్తుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో బిజిగా ఉంటారు. బ్యాంకు వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. **తుల :** ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తినిస్తాయి. వ్యాపారాల అభివృద్ధికి బాగా శ్రమిస్తారు. స్త్రీలకు సంపా దన పట్ల ఆసక్తితో పాటు అవకాశాలు కలిసిరాగలవు. రుణం తీర్చి తాకట్టు వస్తువులను విడిపిస్తారు. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచు కుంటారు. **వృశ్చికం :** నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఆత్మ విశ్వాసంతో యత్నాలు కొనసాగించటం మంచిది. పెద్దలను, ప్రముఖులను కలుసుకొని వారికి బహుమతులు అందజేస్తారు. **ధనుస్సు :** ఒవ్యాపారాల్లో పోటీని తట్టుకుంటారు. మీ కార్యక్రమాలలో స్వల్ప మార్పులుంటాయి. కాంట్రాక్టర్లకు ఏకాగ్రత లోపం వల్ల చికాకులు తప్పవు. **మకరం :** స్త్రీలకు బంధు, మిత్రులతో మంచి గుర్తింపు రాణింపు లస్తుంది. కొబ్బరి పండ్లు, పూలు, చిరువ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. మీ అలవాట్లు బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. రాజకీయాల లోని వారికి సమస్యలు తలెత్తుతాయి . **కుంభం :** వృత్తి ఉద్యోగాల్లో తలెత్తిన ఆటంకాలు తొలగిపోగలవు. దైవ సేవ, పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయిలకు సదవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకున్నంత సాఫీగా సాగవు. **మీనం :** కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. విదేశీ యానం కోసం చేసే యత్నాల్లో స్వల్ప చికాకులు ఎదుర్కొంటారు.

# సన్మార్గమే నిర్ధేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథా లుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



## టైం బాండ్ విధానం...పిఆర్‌సీ అమలు చెయ్యాలి: జీజీహెచ్ ప్రభుత్వ వైద్యులు



కాకినాడ : టైంబాండ్...పిఆర్‌సీ విధానాలు వెంటనే అమలు చెయ్యాలని కాకినాడ జీజీహెచ్ వైద్యులు మంగళవారం విధులు బహిష్కరించి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా నిర్వహించారు. తమకు పదోన్నతులు కల్పించడంలో ప్రభుత్వం పక్షపాతం చూపిందని ఎపీజీడిఎ జీజీహెచ్ కన్వీనర్ డా. ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యులుగా చేరిన 5ఏళ్లకు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గాను అనంతరం 4 ఏళ్ళకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా, తర్వాత 3 ఏళ్ళకు ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించాల్సి ఉండగా గత19 ఏళ్ళగా ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. టైంబాండ్ విధానం రిమ్స్‌లో అమలు చేస్తున్నారని ఇక్కడి చేరిన జూనియర్ డాక్లర్లు రిమ్స్‌కు వెళ్ళిన అక్కడ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొంది తిరిగి వస్తున్నారన్నారు. ఏళ్ళ తరబడి ఇక్కడ పనిచేసినా పదోన్నతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే పిఆర్‌సీ విధానం గత 8 సంవత్సరాలుగా అమలు చెయ్యడం లేదన్నారు. కాకినాడ జీజీహెచ్ వైద్యుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిజిడిఎ జెఎసి నాయకులు డా.లక్ష్మోజీ నాయుడు, డా.కస్తూరి, డా.ఉమామహేశ్వరరావు, డా.శ్రీనివాస్, డా కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో ప్రత్యంగిరి హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి సన్నిధిలో క్షేత్ర రక్షకిగా పూజలందుకొంటున్న శ్రీ వనదుర్గమ్మవారి ఆలయంలో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యంగిరి హోమాన్ని మంగళవారం ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యావచనం అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను వేదపండితులు, అర్చకులు పాలంకి. చినపట్టాభి రామమూర్తి, ఇంద్రగంటి. బుల్లి తది తరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిఈరంకి.జగన్నాధరావు, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్, పోల్నాటి.లక్ష్మీనారాయణ ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేశారు.

## ప్రజలకు చేరువయ్యేందుకే మండల వాణి

రావులపాలెం: అధికారులు ప్రజల మధ్య దూరాన్ని తగ్గించి ప్రజలకు మరింత చేరువయ్యేందుకే ప్రభుత్వం మండల వాణి అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని తహశీల్దారు జి.వెంకటేశ్వరరాజు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం జరిగే మండల వాణి కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టరు ఎ. మల్లిఖార్జున ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 నుండి 12 వరకు తహశీల్దారు కార్యాలయంలో, మధ్యాహ్నం 2-30 నుండి 4 వరకు ఎమ్‌పిడిఓ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో మండల పరిధి గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## విశాఖ వాసి శ్రీవారి అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

రావులపాలెం : కోరిన కోర్కెలు తీర్చే కలియుగ వెంకటేశ్వరున్ని దర్శించుకునే భక్తులకు అన్నదానం చేసేందుకు వీలుగా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్న అన్నదాన ట్రస్ట్‌కు విశాఖపట్నం వాస్తవ్యులు పి. దినేష్ తన తండ్రి ధర్మారావు పేరున 10,001/- రూపాయలు, అలాగే అనపర్తి వాస్తవ్యులు విశ్వనాధరెడ్డి అన్నదాన ట్రస్ట్‌కు రూ.10,116/- లు విరాళం అందించారు. ఈ సందర్భముగా ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది వీరికి స్వామి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందించారు.

## ఇగ్నోలో హిందీ పక్షోత్సవాలు

విశాఖపట్నం: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) హిందీ దినోత్సవం సందర్భంగా 28 సెప్టెంబర్ 2018 వరకు హిందీ పక్షోత్సవాలను నిర్వహిస్తోంది. స్థానిక ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో నిర్వహించిన హిందీ దినోత్సవంలో ఇగ్నో ఉద్యోగులు, ఇతరులు పాల్గొన్నారు. భారతదేశం లో హిందీ భాషకున్న ప్రాముఖ్యత, విద్యార్థులకు, ఉద్యోగులకు హిందీ నేర్చుకోవాల్సిన అవసరం వంటి విషయాలపై ఈ హిందీ దినోత్సవంలో ప్రధానంగా చర్చించారు. ఇగ్నో కార్యక్రామాలలో ఇంగ్లీషుతో పాటు హిందీకి కూడా సమాన ప్రాధాన్యతనిచ్చి ఇగ్నో జారీ చేసే అన్ని ఆదేశాలు, పత్రాలు హిందీ భాషలోనూ ఉండే విధంగా చూడాలని ఈ సమావేశంలో తీర్మానించారు. అంతేకాకుండా హిందీలో విద్యార్థులు, ఇతరులు రాసే అన్ని రకాల ఉత్తరాలకు, పత్రాలకు విధిగా హిందీలోనే జవాబు ఇవ్వాలని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సంకల్పించారు. హిందీ పక్షోత్సవాలలో భాగంగా ఈ వారంలో నిత్య జీవితంలో హిందీ అవసరం-ప్రాముఖ్యత అనే అంశంపై అవగాహనా సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశంలో హిందీ అధ్యాపకులు, ఇగ్నో ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొంటారు.

## అర్హులైన వారందరు ఓటుహక్కు కలిగి ఉండాలి

పెద్దాపురం: వచ్చేఏడాది జనవరి ఒకటినాటికి 18 సంవత్సరాలు నిండిన యువకులందరూ ఓటు హక్కు కలిగి ఉండాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ ఎన్ఎస్‌బివి వసంతరాయుడు అన్నారు. విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో 184932 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 91976, మహిళలు 92935, ఇతరులు 21 మంది ఉన్నారని అన్నారు. ఓటు నమోదుకు అక్టోబర్ 31 వరకు కాలపరిమితి కలదని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 204 పోలింగ్ స్టేషన్లు కలవని, మరో 7 పోలింగు స్టేషన్లు క్రొత్తవి ఏర్పాటుచేశామని దీనితో 211 స్టేషన్ల ఉన్నాయని తెలిపారు. ప్రతిగురు శుక్రవారంలో గ్రామ దర్శని కార్యక్రమం పగడ్భందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## గిరిజన డి-ఫారం పట్టా భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

రావికమతం: రావికమతం మండలం, చీమలపాడు పంచాయితీ, జడ్‌జోగంపేట గ్రామం గిరిజనల భూమిని శ్రీసాయి కఫి గ్రానైట్ క్వారీ యాజమాని ఆక్రమించి ఈ జీడితోటలను ధ్వంసంచేసి డి-పారం పట్టా భూమిని తీసుకొని జిరాయితీ భూమి కొనిస్తామని వ్రాత పూర్వకంగా క్వారీ మేనేజరు ఎ.శ్రీనివాసరావు, ఆర్‌డిఓ, ఎంఆర్‌ఓ సమక్షంలో హామీపత్రం ఇచ్చారు. కాని క్వారీ లీజు మంజూరు చేసుకొని భవనాలు నిర్మించి క్వారీని నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై రావికమతం ఎంఆర్‌ఓకి పిర్యాదు చేయగా ఎంఆర్‌ఓ, ఆర్.ఐ. సర్వేయరు గిరిజన భూములను ఆక్రమించిన వాటిని సర్వేచేసిన రిపోర్టును ఎంఆర్‌ఓకి ఇవ్వడం జరిగింది. ఎంఆర్‌ఓ గిరిజనుల భూములను ఆక్రమించిన గ్రానైట్ క్వారీ యజమానికి పి.ఓ.టి చట్ట ప్రకారంగా నోటిసులిచ్చి గ్రానైట్ క్వారీ ఆక్రమించిన భూములను గిరిజనులకు ఇస్తామని చెప్పియున్నారు. కాని నేటికి క్వారీ యజమానికి ఎటువంటి నోటీసులు ఇవ్వలేదు. కావున తక్షణమే గిరిజనుల భూములు ఆక్రమించి, జీడిమామిడి తోటలు ధ్వంసం చేసిన సాయి కఫీ గ్రానైట్ క్వారీ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని కోవాలని గిరిజనులు కోరుతున్నారు.

## జీజీహెచ్ పారిశుద్ధ్యకార్మికుల ధర్నా



కాకినాడ : కాకినాడ ప్రభుత్వ సమాన్య అసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు ఉద్యోగ భద్రత, వేతనాల చెల్లింపు కోరుతూ మంగళవారం జీజీహెచ్ వద్దధర్నా జరిగింది, కార్మిక సంఘాల ప్రజాసంఘాల నాయకులు ధర్నాకు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఐఎన్‌టియుసి నాయకులు సబ్బతి ఫణేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు పెద్దిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా కేంద్రం కాకినాడ అతిపెద్ద ఆసుపత్రిలో సుమారు 210 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు ఉద్యోగ భద్రత లేకుండా అభద్రతాభావంతో పని చేస్తున్నారన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ కాంట్రాక్టర్ ముందయికి చెందిన సంస్థ అయినా గోకాడ శ్రీరామ చంద్రమూర్తి (రాంబాబు) అనే వ్యక్తి సబ్ కాంట్రాక్టర్‌గా చలామణి అవుతూ కార్మికులపై వేధింపులు కక్ష సాధింపులు చేస్తున్నారని అన్నారు. పిఎఫ్. ఇఎస్‌ఐ కట్టాలని బ్యాంకుకు అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని కార్మికులు కోరితే అది నేరంగా భావించిన రాంబాబు కొంతమంది కార్మికులను విధుల నుండి తొలగించి ఉద్యోగ భద్రత లేకుండా చేసారన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకొంటే ఉద్యోగాలు పీకేస్తారా అని ప్రశ్నించారు. రాంబాబుకు వంతపాడే కార్మికులకు రోస్టర్ అమలు చేయడం లేదని అన్నారు. కార్మిక నిబంధనలను అతిక్రమిస్తున్నా సబ్ కాంట్రాక్టర్ రాంబాబు, రాంబాబును సమర్ధిస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ రాఘవేంద్రరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్మిక చట్టాల అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. పక్షపాతం లేకుండా కార్మికులందరికి రోస్టర్ పద్దతిలో విధుల మార్చాలని, వేతనాలు సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజ్‌కుమార్, అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొన్నారు.

## ధ్యానంతోనే విద్యార్థులు మానసికోల్లాసం పొందవచ్చు



రావులపాలెం : విద్యార్థులు సేవాభావాన్ని కలిగి చిన్ననాటినుండే సేవాభావాన్ని అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కె. మాధవరావు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్.ఎస్.ఎస్. డే కార్యక్రమం సందర్భముగా విద్యార్థినీ విద్యార్థుల నుద్దేశించి ప్రిన్సిపాల్ కె. మాధవరావు ప్రసంగించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటినుండే సేవాతత్పరతను అలవర్చుకోవాలని, సమాజానికి తోడ్పడే పనులు చేయాలని, బ్లడ్ డొనేషన్ చేయాలని, కాలుష్య రహిత వాతావరణానికి విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సంస్థ ద్వారా మానసిక ఒత్తిడి జయించడానికి ధ్యానం విశిష్టతను వివరిస్తూ విద్యార్థులచే ధ్యానం చేయించారు. విద్యార్థులకు ధ్యానం విశిష్టతను కృష్ణంరాజు, కుమారి టీచర్లు కళ్ళకు కట్టినట్లు ధ్యానం ఉపయోగాలు, ధ్యానంతో విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ వి. వెంకటరెడ్డి, డి. మోహన్, బి.వై.ఎన్.వి. ప్రసాద్, సువర్ణ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతమైన అంత్యోదయ దివాస్ సంబరాలు



విశాఖపట్నం : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు, విశాఖపట్నం జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అమలు జరుగుచున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా నిరుద్యోగ యువతీయువకులకు నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి కల్పించడం జరుగుతుంది. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 98వ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 25వ తేదిన టిటిడిసి క్యాంపస్, పెందుర్తినందు అంత్యోదయ దివాస్ సంబరాలు అత్యంత వైభవంగా జరిగినవి. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ పథకాలలో భాగస్వాములైన అందరు అధికారులు, స్థానిక శిక్షణా కార్యక్రమముల అధిపతులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా సుమారు 1500 మంది నిరుద్యోగ యువతీ యువకులతో బారీర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి వి సత్యసాయి శ్రీనివాస్, పథక సంచాలకులు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విశాఖపట్నం వారు ముఖ్యఅతిధిగా పాల్గొని డిడియు - జికెవై పథకం ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న 500 మంది విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు వారి చేతులు మీదుగా అందచేయడమైనది మరియు ఈ పథనకం ద్వారా ఉన్నత పదవిలో ఉపాధి పొందిన 20 మంది ఉద్యోగస్తులను సన్మానం చేయడం జరిగింది.

## రాఫెల్ పై కాంగ్రెస్ పసలేని ఆరోపణలు

### -భాజాపా రాష్ట్ర అధికార ప్రతినిధి తుమ్మల పద్మజ



కాకినాడ: జాతీయ స్థాయిలో ఎన్నో స్కాంలకు అలవాటు పడిన కాంగ్రెస్ పార్టీ భాజాపా ప్రభుత్వంపై పసలేని ఆరోపణలు చేస్తుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి తుమ్మల పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. భోఫోర్స్ లాంటి ఎన్నో కుంభకోణాలు చేసిన కాంగ్రెస్ రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోళ్ళలో అక్రమాలు జరిగాయంటూ ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపణలు చేయడం కొనుగోళ్ళ అంశంలో తగిన పరిజ్ఞానం లేక భజన పరుల మాటలు విని మాట్లాడటం తప్ప మరేమీ కాదన్నారు.రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందం యుపిఎ ప్రభుత్వ సమయంలోనే కుదిరిందని అందులో భాగంగా 136 విమానాలు 90వేల కోట్లకు ఒప్పందం అయ్యిందని అప్పటి నుండి ఒక్క విమానం కూడా భారత్‌కు రాలేదన్నారు. మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాక మేకిన్ ఇండియాలో భాగంగా నాటి ఒప్పందం రద్దు పరచి నూతన ఒప్పందం ప్రకారం36 విమానాలను భారత్‌లోనే తయారు చేసేలాచర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

ఈ విమానాల తయారీకి హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ సంస్థలకు అనగా హెచ్ఎఎల్ నిరాకరించడంతోనే భారత ప్రభుత్వం రిలయన్స్ సంస్థతో విమానాల నిర్మాణానికి ఒప్పందం చేసుకుందన్నారు. ఫ్రాన్స్ పరిజ్ఞానంతో అతి తక్కువ ఖర్చుతో యుద్ధ విమానాలు మనమే తయారు చేసుకోవచ్చునని అన్నారు.దేశ భద్రత,బాధ్యత ఉన్న వ్యక్తులు ఇటువంటి ఆరోపనలు చేయరని అన్నారు. కాంగ్రెస్ నాయకులు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేత



నర్సీపట్నం: పెదబొడ్డేపల్లి గురుకుల పాఠశాలలో ఏపి సిఎం కప్ 2018 మండల స్థాయి ఉన్నత పాఠశాలల బాల, బాలికల ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు నర్సీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు విరాళంగా అందజేశారు. మంగళవారం వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బివివి. సుబ్బారావు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల ఎదుగుదలకు దోహదం చేస్తాయని తెలిపారు. క్రీడల నిర్వహణ అధ్యక్షులు ఎన్.సాల్మన్‌రాజు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సుతాపల్లి శ్రీకాంత్, సెక్రటరీ పచ్చిగోళ్ల నారాయణరావు, జోన్ చైర్మన్ భేతిరెడ్డి విజయ్ కుమార్, ఉన్నత పాఠశాల పిడి, పిఇటిలు పాల్గొన్నారు.

## యువత దురవ్యసనాలకు దూరంగా ఉండండి

### ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

పెద్దాపురం: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమిశిక్షణతో మెలగాలని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప అన్నారు. మంగళవారం స్థానిక టిటిడిసిలో జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ ఆధ్వర్యంలో 5 రోజులపాటు జరిగే యువజన సమైఖ్యతా శిబిరాన్ని ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 13 జిల్లాల నుండి వచ్చిన యువతను ఉద్దేశించి మాంత్రా మట్లాడుతూ, యువత నేటి సమాజంలో చెడువ్యసనాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకుంటున్నారని, ఈ పరిస్థితినుండి యువత బయటపడాలని అన్నారు. నిరుద్యోగులకు ముఖ్యమంత్రి యువనేస్తం పథకం ద్వారా 10 లక్షల నిరుద్యోగులకు భృతి కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా చేసిన ప్రసంగం అందర్ని ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ కర్రి రామారెడ్డి, అడబాల కుమారస్వామి, మన్యం చంద్రరావు, జిల్లా సమాచారశాఖ



ఉపసంచాలకులు ఎం ప్రాన్సిస్ అధికారులు, సిబ్బంది యువత పాల్గొన్నారు.

# జగనన్నకు తోడుగా... ప్రజాసమస్యలపై దండయాత్ర

- 'డాక్టరన్న' సంఘీభావ యాత్రకు విశేష స్పందన - దక్షిణ నియోజకవర్గంలో మొదలైన పాదయాత్ర
- అడుగు అడుగున మహిళలు హారతులు - ఆశీర్వదించండి అభివృద్ధికి అర్థం చెబుతా
- వైకాపా దక్షిణ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి





విశాఖ సిటీ : జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని , రాష్ట్ర ప్రజల కష్టా,సుఖాలను స్వయంగా తెలుసుకొనేదుకు గత కొన్ని నెలలుగా అలుపెరుగని బాటసారిగా రాష్ట్ర నలుమూలల పాదయాత్ర చేస్తూ ఉత్తరంద్రా జిల్లాల్లో పర్యటిస్తున్నారు విశాఖపట్నం జిల్లా సరిహద్దు కి చేరుకోగానే 3000వేల కిలోమీటర్లు నడచిన సందర్భంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో 'జగన్ అన్నకు తోడుగా ' నినాదంతో ఆయా నియోజకవర్గ సమన్వయకర్తల ఆధ్వర్యంలో సంఘీభావ యాత్రలు నిర్వహి0చాలని పార్టీ పెద్దలు సూచించారు .ఈ మేరకు విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి అధ్వర్యంలో స్థానిక 15వవార్డు రామటాకీష్ జంక్షన్, కాశీ విశ్వేస్వర ఆలయం వద్దనుండీ పాదయాత్ర ప్రారంభించారు. శ్రీ నగర్, ఆర్ టి సి కాంప్లెక్స్, జీ.వి.యం.సి గాంధీ విగ్రహం, పాతజైల్ రోడ్, డాబాగార్డెన్స్ , జగదాంబ ఎఅ, ఆంథోని నగర్, దండుబజార్, కాలెక్టరేట్ ఎఅ, రెల్లి వీధి , బీచ్



రోడ్, AVN కాలేజీ వద్ద పాదయాత్ర ముగిసింది. అనంతరం పీవీ రమణమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో ఏ రాజకీయ నేతకు కూడా సాధ్యం కాని మహా పాదయాత్రను వైఎస్సార్‌సీపీ అధినేత, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టారని అన్నారు. ప్రజల సంక్షేమ, యోగక్షేమాలు తెలుసుకునేందుకే ఆయన ఈ యాత్రను చేపడుతున్నారని తెలిపారు. ఆయనకు దారిపొడవున ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని అన్నారు. మహా విశాఖ నగరంలో ప్రజా సమస్యలు విలాయతాండవం చేస్తున్నయని ప్రజా సమస్యలను ప్రభుత్వ పెద్దలు గాలికి వదిలేసి స్వలాభం కోసమే రాజకీయాలు చేస్తున్నరని అన్నారు. గ్రేటర్ ప్రరిధిలోని దక్షిణ నియోజక వర్గం అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని ఇక్కడ ప్రజలు వారి వారి జీవన వృత్తులో బ్రతుకు సాగిస్తున్నరని ఇటువంటి వారికి ప్రభుత్వ సాయహం సంపూర్ణంగా అందించవలసిన బాధ్యత ప్రభుత్వ పెద్దలపై ఉన్నది అని అన్నారు. ముఖ్యంగా ఈ నియోజక వర్గంలో

డ్రైనెజి సమస్య, పొల్యూషన్ సమస్య వల్ల ప్రజలు త్రీవ ఇబ్బందుకు గురౌతున్నారని అయాన తెలియజేశారు. జననేత జగన్ మెహన్‌రెడ్డిని రానున్న రోజుల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రజ సమస్య తెలుసుకొనేందుకే పాద యత్ర చేస్తుమని అయిన అన్నారు.

ఈ పాదయాత్రలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ,నగర మహిళ అధ్యక్షురాలు గరికన గౌరి , నగర యూత్ అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ,వార్డ్ అధ్యక్షులు 15వార్డ్ నీలాపు సర్వేశ్వర రెడ్డి, 20వార్డ్ పీతల వాసు, 21వార్డ్ డి మాణిక్యాలరావు, 22వార్డ్ ఎన్ పోతు రాజు , 23వార్డ్ అలమండ విజయ కుమార్ , లతో పాటు అధిక సంఖ్యలో మహిళలు యువత పాల్గున్నారు.



*వైయస్ఆర్‌సిపి ధినేత ఆంధ్ర రాష్ట్ర ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.స్. జగన్ మోహన్ రెడ్డి గారు చేస్తున్న ప్రజా సంకల్ప యాత్ర 3000 కిలొ మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా సంకల్ప యాత్రకు మద్దతుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేస్తున్న విశాఖ నగర్‌౯ా=జూ అథ్యక్షులు డా:విజయప్రసాద్ మళ్ళ మాజీ మీూా విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త.*

## ఉత్తరంలో జగనన్నకు తోడుగా పాదయాత్ర



విశాఖపట్నం : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర పాదయాత్ర 3000 కి.మి మైలురాయిని పూర్తిచేస్తున్న సందర్భంగా జగనన్నకి తోడుగా ఉత్తర నియోజకవర్గ లో ఆ పార్టీ సమన్వయకర్త కె.కె.రాజు మూడు రోజుల పాటు అనగా 25, 26, 27 తేదీల లో పాదయాత్ర చేయతలపెట్టారు.

మొదటి రోజు అనగా మంగళవారం ఉదయం 9:15 ని లకు జీవీఎంసీ 11వ వార్డు గ్రీన్ పార్క్ కొలనీ లో గల గణపతి ఆలయం వద్ద నుండి ప్రారంభమై బాలయ్య శాస్త్రి లేఔట్, ఎన్.ఆర్.ఐ హాస్పిటల్, టి.పి.టి.కొలనీ, ఎం.ఆర్.ఓ ఆఫీస్, నక్కవాణిపాలెం, రెల్లివీధి, బి. టి.ఆర్ కొలనీ, రాజేంద్రనగర్, సీతమ్మపేట, గురుద్వార్, శాంతినగర్, ఎన్.జి.జి.ఓ ఎస్ కొలనీ, చిన్నూరు, రామకృష్ణ నగర్, లలితనగర్, సంగం ఆఫీస్, నందగిరినగర్,

రైల్వే న్యూ కొలనీ, తాటిచెట్లపాలెం నుండి 35 వ వార్డులో గల ధర్మానగర్ వరుకు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎల్లాజిరావు, జి.వి.రమణి, సారిపల్లి గోవింద్, ముత్యం సూర్యారావు, షేక్ జబెల్, కె.వి. బాబా, దుప్పలపూడి శ్రీనివాస్, పైడి రమణ, కట్టుమూ రి సతీష్,సనపల చంద్ర మౌళి, కె. పి.రత్నాకర్, బొడ్డు ఎర్రినాయుడు, గుజ్జు వెంకట రెడ్డి, చల్లా ఈశ్వరరావు మరియు వై కా పా నాయకులు ఆళ్ళ శివగణేష్, పి.బాబ్జి, సేనాపతి అప్పారావు, ఆర్. వెంకటరమణ, బర్కత్ ఆలీ, జ్యోతి, రాధ, వైస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



*జననాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజాసంకల్పయాత్ర 3000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జగన్నన్న కు తోడుగా చేపట్టిన పాదయాత్రలో విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మరియు మాజీ సిటీ నగర అధ్యక్షులు శ్రీనివాస్ వంశీకృష్ణ తో అడుగులు వేస్తున్న నియోజకవర్గ వైసీపీ కుటుంబ సభ్యులు మరియు అభిమానులు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి, మధులత తదితరులు పాల్గొన్నారు.*

## భూ నిక్షేపాలతో అద్భుత ఆవిష్కరణలు

తిరుపతి : భూ నిక్షేపాలను వినియోగించుకుని అద్భుత ఆవిష్కరణలు చేయవచ్చని అమెరికాలోని ఓరిగాన్ స్టేట్ వర్సిటీ ప్రతినిధి డాక్టర్ మాస్ సుబ్రమణి యన్ పేర్కొన్నారు. భూమి నుంచి అరుదుగా లభ్యమయ్యే నిక్షేపాల వినియోగంలో శాస్త్ర, సాంకేతిక రంగాల పాత్ర, ఉపయోగాలు అనే అంశంపై జరుగు తున్న అంతర్జాతీయ సదస్సు రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలు ఎల్లప్పుడూ నూతన ఆవిష్కరణల దిశగా పయనిస్తుంటాయని వెల్లడించారు. భూగోళంలో అనేక ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని, వాటిని సద్విని యోగం చేసుకోవడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా ఎలక్ట్రానిక్స్, లేజర్, మాగ్నేటిజం, శక్తిమార్పు వంటి రంగాల్లో భూ నిక్షేపాలను విరివిగా వినియోగిస్తున్నట్లు వివరించారు. భూ నిక్షేపాల్లో అనేక ఆకర్షణీ యమైన అంశాలు ఉన్నాయని, ఆయా రంగాలకు అవసరమైన పదార్థాల రూప కల్పనకు ఇవి సమర్థంగా పనిచేస్తాయని వెల్లడిం చారు. ప్రస్తుతం జరుగుతున్న అరుదైన పరిశోధనల్లో అద్భుత ఆవిష్కరణలు వెలుగుచూస్తున్నాయని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు ఊహించని పరిశోధన ఫలితాలను ఈ రంగంలో వెలుగుచూడటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సదస్సు ఛైర్మన్ ఆచార్య సీకే జయశంకర్, కన్వీనర్ డాక్టర్ ఎంఎల్‌పీ రెడ్డి, కోశాధికారి ఆచార్య బి.దేవప్రసాద్ రాజు, ప్రతినిధులు పాల్గొన్నారు.











## గన్నవరం ఉప రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా దాడులు

### లెక్కలేని రూ.7.52 లక్షల నగదు స్వాధీనం

గన్నవరం : ఆది నుంచి అక్రమాలకు నెలవుగా మారిన గన్నవరం ఉప రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. విమానాశ్రయం విస్తరణ, భూసేకరణ అనంతరం రాజధానిలో ప్లాట్ల కేటాయింపు, గన్న వరానికి రియల్ భూమ్ రావటంతో రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరుగు తున్నాయి. సొంత భూమి కాకపోయినా రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడం, సొంత భూమి అయినా అమ్యామ్యాలు లేకుండా దస్త్రాలు కదలకపోవడం, రైతుల పనులకు చేయి తడపాల్సిన పరిస్థితులు ఉన్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో వీటికి అందరూ తలొగ్గుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో అనిశా డీఎస్పీ ఎస్.వి.వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో అధికారులు గన్నవరం రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేశారు. పరిసరాల్లో ఉన్న దస్తావేజు లేఖర్ల కార్యాలయాలపైనా ఏకకాలంలో దాడులు చేశారు. వారి వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నారు. పది మంది లేఖర్లు, వారి సహాయ కులు, స్టాంప్ వెండర్ల వద్ద లెక్క తెలియని ధనం రూ.7,52,260 ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసు కున్నారు. ఇటీవల కాలంలోనే గన్నవరం ఉప రిజిస్ట్రార్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌లు అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో అరెస్టై సస్పెండైన విషయం తెలిసిందే. దీంతో కంకిపాడు పర్యవేక్షకుడు శేఖర్‌ను ఇక్కడ తాత్కాలిక ఉప రిజిస్ట్రార్‌గా నియమించారు. తర్వాత ఆయనను మార్చి ఇక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పగించారు. వ్యక్తిగత కారణాలతో ఈయన రెండు రోజులుగా సెలవులో ఉన్నారు. జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ నుంచి సీనియర్ అసిస్టెంట్ అశోక్‌ను ఇక్కడ తాత్కాలిక అధికారిగా పంపారు. ఈ రెండు రోజులుగా రిజిస్ట్రేషన్లు చేస్తు న్నారు. అనిశా దాడులతో పూర్తయిన పత్రాలను రైతులు, భూ యజమానులకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. డీఎస్పీ పాటు సీఐలు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, హ్యాపీ కృప, కెనడీ తదితరులు దాడుల్లో పాల్గొన్నారు.

# రాజీవ్ ఖేల్‌రత్న అందుకున్న కోహ్లి

**రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న కోహ్లి**

**రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా క్రీడా అవార్డుల ప్రదానోత్సవం**



న్యూఢిల్లీ: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతులు మీదుగా ప్రతిష్టాత్మక రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. వివిధ క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాళ్లకు అవార్డులు వరించాయి. టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లితో పాటు మహిళా వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను సైతం అవార్డు స్వీకరించారు. జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాతో పాటు మరో 20 మంది క్రీడాకారులు అర్జున అవార్డును అందుకున్నారు. ఖేల్ రత్న పురస్కారం పొందిన వారికి పతకం, ప్రశంసా పత్రంతోపాటు రూ. 7 లక్షల 50 వేలు... అర్జున అవార్డీలకు అర్జునుడి ప్రతిమతోపాటు రూ. 5 లక్షల నగదు పురస్కారం అందజేశారు. వాస్తవానికి జాతీయ క్రీడల దినోత్సవం (ఆగస్టు 29) రోజునే ఈ అవార్డుల ప్రదానోత్సవం జరగాలి. కానీ ఏషియన్ గేమ్స్ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నేడు (సెప్టెంబర్ 25) నిర్వహించారు. ఈ రోజే ద్రోణాచార్య, ధ్యాన్‌చంద్ అవార్డులను కూడా అందజేశారు.

# కాంగ్రెస్‌తోనే ఎస్సీ, ఎస్టీలకు న్యాయం: రఘువీరా



విజయవాడ: ఎస్సీ, ఎస్టీల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లిస్తోందని ఏపీపీసీసీ చీఫ్ రఘువీరా రెడ్డి ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల హక్కులను హరిస్తున్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం లేదని విమర్శించారు. మంగళవారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీతో అంటకాగే ఏ పార్టీ కూడా అధికారంలోకి రావడానికి వీలు లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో జనరల్ సీట్లలో ఎస్సీ, ఎస్టీలకు పోటీచేసే అవకాశం కల్పిస్తామన్నారు. త్వరలోనే ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం చేపడతామని అన్నారు.

# విపక్షాలకు మోదీ భయం పట్టుకుంది

**విపక్షాలపై నిప్పులు చెరిగిన అమిత్ షా**

**నవీన్ పట్నాయక్‌పై బహిరంగ సవాల్**



భువనేశ్వర్: విపక్షాలకు మోదీ భయం పట్టుకుందంటూ భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా నిప్పులు చెరిగారు. ప్రస్తుతం ఆయన ఒడిశాలో పర్యటిస్తున్నారు. సోమవారం భువనేశ్వర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఆ రాష్ట్రముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రాష్ట్రం నుంచి సాగనంపుతామని బహిరంగ సవాల్ విసిరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో బిజు జనతా దళ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడం మానేసింది. ప్రధాని మోదీ మేకింగ్ ఇండియా కార్యక్రమాన్ని నడుపుతుంటే ఒడిశా ప్రభుత్వం బ్రేకింగ్ ఇండియాకే ఓటేస్తోంది. పేదరికం, నిరుద్యోగిత, అభద్రతాభావాన్ని పోగొట్టే దిశగా ప్రధాని అడుగులేస్తున్నారు. ప్రతి పక్షాలు మాత్రం పసలేని వాదలను చేస్తూ కాలం వెళ్లదీస్తున్నాయి. మోదీ పేదరికాన్ని తరిమి కొట్టాలని శ్రమిస్తుంటే..మోదీని దేశం నుంచి పంపేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం బిజు జనతా దళ్‌తో సహా విపక్షాలన్నింటికీ మోదీ ఫోబియా పట్టుకుంది. వాళ్లకి సరైన అజెండా లేదు. నాయకుడు లేడు. ఒక సిద్ధాంతం కూడా లేదు. మహిళలకే మా మొదటి ప్రాధాన్యం.మా ప్రభుత్వంలో మహిళలు నిశ్చింతగా ఉన్నారు. ఒడిశాలో భాజపా అధికారంలోకి వస్తే మద్యపానానికి చోటుండదు. లిక్కర్ వ్యాపారం చేసే వారిని జైలుకు పంపుతాం అని తెలిపారు.

నిరాధార ఆరోపణలు చేయడం రాహుల్‌కు అలవాటే: రాఫెల్ విషయంలో జరుగుతున్న రగడపై అమిత్ షా మాట్లాడారు. ప్రతిపక్షం పసలేని ఆరోపణలు చేస్తోంది.

రాఫెల్ ఒప్పందంపై ఒక్క పైసా కూడా వృధాగా పోలేదు. హోలెన్‌తో కలిసి మాపై దాడికి దిగుతోంది. వాటన్నింటీ మేం భయపడం. ఎందుకంటే మాలో ఏ కల్మషం లేదు. నిరాధార ఆరోపణలు చేయడంలో రాహుల్‌కు సాటిగా ఎవరూ రారు అని ఎద్దేవా చేశారు.

# 'షీ టీమ్స్' కొరకు టాటా సుమో గోల్డ్ వాహనం





విశాఖపట్నం: సిటీ పోలీస్ కమిషనరేట్ ఆవరణలో ఎల్‌జి పాలిమర్స్ ఇండియా లిమిటెడ్, ఆర్.ఆర్.వెంకటాపురం, విశాఖపట్నం వారు సిఎస్ఆర్ ప్రోగ్రామ్ కింద విశాఖ నగర పోలీస్ కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా సమక్షంలో 'షీ టీమ్స్' కొరకు టాటా సుమో గోల్డ్ వాహనం విశాఖ నగర పోలీసులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మహేష్‌చంద్ర లడ్డా మాట్లాడుతూ సిఎస్ఆర్ ప్రోగ్రామ్ కింద సిటీ పోలీస్‌కు వాహనం కేటాయించడం మంచి పరిణామమని, ఇది పోలీస్ డిపార్టుమెంటుకు ఎంతో సహాయపడుతుందని, దీనిని పెట్రోలింగ్‌కు ఉపయోగిస్తామని, పోలీస్ మొబిలిటీకి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎల్‌జి పాలిమర్స్ ఇండియా లిమిటెడ్ వారికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌జి పాలిమర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క ప్రతినిధి డిజిఎం బి.దక్షిణమూర్తి మాట్లాడుతూ పోలీస్ శాఖ వారిని ప్రోత్సహించడానికి సిఎస్ఆర్ ప్రోగ్రామ్ కింద వాహనం కేటాయించడం జరిగింది. ఈ విధముగానే మా యొక్క సహాయ సహకారాలు సిఎస్ఆర్ ప్రోగ్రామ్ కింద అందిస్తామని తెలిపారు.

# మావోయిస్టుల దృక్పథం మారింది: మందకృష్ణ



విశాఖపట్నం: మన్యంలో గిరిజన ప్రజా ప్రతినిధులను మావోయిస్టులు హత్య చేయడాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఖండించారు. మావోయిస్టుల్లో వచ్చిన వర్గ దృక్పథం వల్లే గిరిజన నేతలను సైతం హతమార్చారని ఆరోపించారు.

విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... పోలీసుల తీరుపై మండిపడ్డారు. ప్రజాప్రతినిధులు హత్యకు గురైన తర్వాత వారి మృతదేహాలను బంధువులు తెచ్చుకున్నారే తప్ప.. పోలీసులు తీసుకురాలేదని చెప్పారు. పోలీసుల వైఫల్యమే ఈ ఘటనకు కారణమని ఆరోపించారు. పోలీసు శాఖలో కింది నుంచి పై స్థాయి అధికారుల వరకు బాధ్యులను చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మావోల సమస్య పరిష్కారం కావాలంటే.. మావో నాయకుడు గణపతితో ప్రధాని మోదీ.. రాష్ట్రంలో ఆర్కేతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరపాలని సూచించారు. అప్పటివరకు మారణహోమం ఆగే పరిస్థితి కనిపించడం లేదని మందకృష్ణ అభిప్రాయపడ్డారు.

# రాహుల్‌తో విభేదాలు వ్యక్తిగతంగా కాదు..

**కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



లఖ్‌నవూ(ఉత్తర్‌ప్రదేశ్): కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీతో భారతీయ జనతా పార్టీకి ఉండే విభేదాలు రాజకీయపరంగానే కానీ, వ్యక్తిగతంగా కాదని కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తమ పార్టీ ఎల్లప్పుడూ రాజకీయ, భావజాలం అంశాల కారణంగా మాత్రమే ఇతరులకి వ్యతిరేకంగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ రోజు ఆయన లఖ్‌నవూలోని ఓ విద్యా సంస్థలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలోనే రాహుల్ గాంధీ పదే పదే హిందూ దేవాలయాలను సందర్శిస్తున్నారా? అని ఈ సందర్భంగా ఒకరు అడిగిన ప్రశ్నకు రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. సమాజ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాజకీయాలు చేయాలి. అందరితో కలిసి, అందరి వికాసం కోసం అనే మంత్రంతోనే పార్టీలు పనిచేస్తాయి అని ఆయన వ్యాఖ్యానించారు.

## ఉత్తర భారతదేశంలో

# బీభత్సం సృష్టిస్తున్న వర్షాలు

- దారుణంగా మారిన హిమాచల్ ప్రదేశ్ పరిస్థితి
- 25 మంది మృతి



దిల్లీ: ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదలు, కొండచరియలు విరిగిపడడం, ఇంటి పైకప్పు కూలడం తదితర కారణాలతో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్ ప్రదేశ్‌లో 8మంది, జమ్ముకశ్మీర్‌లో ఏడుగురు, పంజాబ్‌లో ఆరుగురు, హరియాణాలో నలుగురు మృత్యువాతపడ్డారు. ఐఐటీ రూర్కీకి చెందిన 35మంది విద్యార్థులు సహా 45మంది ట్రెక్కింగ్ వెళ్లి హిమాచల్ ప్రదేశ్‌లోని లహౌల్, స్పిటి జిల్లాల్లో గల్లంతైన సంగతి తెలిసిందే. భారీ వర్షాలు, విపరీతంగా మంచు కురుస్తుండడంతో వీరి ఆచూకీ తెలియడం లేదు.

హిమాచల్ ప్రదేశ్‌లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. భారీ వర్షాలకు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కుల్లు జిల్లాలో హైఅలర్ట్ ప్రకటించారు. కాంగ్రా జిల్లాలోని బియాస్ డ్యామ్ నుంచి నేడు 49వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని భాక్రా మేనేజ్‌మెంట్ బోర్డ్(బీబీఎంబీ) వెల్లడించింది. గడిచిన 36గంటల్లో డ్యామ్‌లో నీటిమట్టం 11.11అడుగుల ఎత్తు పెరిగి ప్రమాదకర స్థాయికి చేరుతుండడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్ధృతంగా ప్రవహిస్తున్న బియాస్ నదిలో ఆదివారం రాత్రి మనాలీ ప్రాంతంలో ముగ్గురు గల్లంతయ్యారు. వీరి వాహనం నదిలో కొట్టుకుపోవడంతో ఈ ఘటన జరిగింది. హిమాచల్ ప్రభుత్వ అభ్యర్థనతో భారత వాయు సేనకు చెందిన హెలికాప్టర్‌ను కుల్లు నుంచి అత్యవసర సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంచారు. వర్షాల కారణంగా చంబా, కుల్లు, శ్రీమౌర్, కంగ్రా, హమిర్‌పూర్ జిల్లాల్లో విద్యాసంస్థలను మూసేశారు.

పంజాబ్‌లోనూ వరుసగా మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇక్కడ కూడా విద్యాసంస్థలను మూసేశారు. పంజాబ్‌లో భారీ వర్షాలు, వరదల కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. జలంధర్‌లో ఎనిమిది నెలల చిన్నారి వరదల్లో కొట్టుకుపోయి చనిపోయింది.

# దోషిగా తేలకుండా అనర్హత వేటు వేయలేం

**ఈ విషయాన్ని పార్లమెంట్‌కే వదిలేస్తున్నాం**

**సుప్రీంకోర్టు స్పష్టీకరణ**

దిల్లీ: క్రిమినల్ విచారణ ఎదుర్కొంటున్న చట్టసభ సభ్యులు దోషులుగా తేలక ముందే వారిపై అనర్హత వేటు వేయలేమని సుప్రీంకోర్టు నేడు వెల్లడించింది. ఎంపీ, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు నమోదైతే వారిని ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం నేడు కీలక తీర్పు వెల్లడించింది. కేవలం అభియోగాలు నమోదైతే వారిపై అనర్హత వేటు వేయలేమని.. అయితే వారు ఎన్నికల్లో పోటీ చేయొచ్చో లేదో అన్న విషయాన్ని పార్లమెంట్‌కే వదిలేస్తున్నట్లు స్పష్టం చేసింది.

ప్రస్తుతం ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం.. ఒక క్రిమినల్ కేసులో దోషిగా తేలాకే చట్టసభ సభ్యుడిపై అనర్హత వేటు పడుతుంది. అయితే అభియోగాల నమోదు దశ నుంచే ఎన్నికల్లో పోటీ చేయకుండా వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ పబ్లిక్ ఇంట్రెస్ట్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థతో పాటు భాజపా నేత అశ్వనీ కుమార్ ఉపాధ్యాయ్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర నేతృత్వంలోని ధర్మాసనం నేడు తీర్పు వెలువరిచింది. క్రిమినల్ కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న చట్టసభ సభ్యులపై అనర్హత వేటు వేసే స్థాయిలో న్యాయస్థానం లేదు. ఈ విషయంలో లక్ష్మణరేఖ దాటలేం.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com